## కామ్రేడ్ కోటేశ్వర్లు విప్లవ జీవన గమనం

| | |
|---|---|
| **1954** | నవంబర్ 26న ఆంధ్రప్రదేశ్‌లో కరీంనగర్ జిల్లా పెద్దపల్లి పట్టణంలో ఒక మధ్యతరగతి కుటుంబంలో మధురమ్మ, వెంకటయ్యల రెండవ సంతానంగా జననం |
| **1969** | ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో చురుకైన పాత్ర |
| **1974** | విప్లవ విద్యార్థి ఉద్యమంలో చురుకైన పాత్ర, కరీంనగర్ పట్టణంలో డిగ్రీ చదువు |
| **1975** | పార్టీ ఆర్గనైజర్‌గా కృషి ఆరంభం |
| **1977** | నాగపూర్‌లో పార్టీ తెలంగాణ ప్రాంతీయ మహాసభలో ప్రతినిధిగా భాగస్వామ్యం |
| **1978** | 'జగిత్యాల జైత్రయాత్ర'గా ప్రసిద్ధి గాంచిన రైతాంగ విప్లవోద్యమ వెల్లువలో కీలక భాగస్వామ్యం |
| **1978** | తొలిసారిగా ఏర్పడిన కరీంనగర్-ఆదిలాబాద్ జిల్లాల పార్టీ సంయుక్త జిల్లా కమిటీ కార్యదర్శిగా ఎన్నిక |
| **1980** | సెప్టెంబర్‌లో జరిగిన మునుపటి సీపీఐ (ఎం-ఎల్) (పీపుల్స్‌వార్) ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మహాసభలో సభ్యునిగా, తర్వాత కార్యదర్శిగా బాధ్యతల నిర్వహణ |
| **1986** | దండకారణ్య ఉద్యమంలో బాధ్యతలు |
| **1987** | ఫిబ్రవరిలో డికె పార్టీ తొలి మహాసభ, ఫారెస్టు కమిటీ సభ్యునిగా ఎన్నిక |
| **1993** | కేంద్ర ఆర్గనైజింగ్ కమిటీ సభ్యుడిగా కో-ఆప్షన్, బెంగాల్ బాధ్యతలు |
| **1995** | మునుపటి సీపీఐ (ఎం-ఎల్) (పీపుల్స్‌వార్) ఆలిండియా ప్రత్యేక కాన్ఫరెన్స్‌లో కేంద్రకమిటీ సభ్యునిగా ఎన్నిక |
| **2001** | మునుపటి సీపీఐ (ఎం-ఎల్) (పీపుల్స్‌వార్) 9వ కాంగ్రెస్‌లో కేంద్రకమిటీ సభ్యుడిగా మళ్లీ ఎన్నిక, పోలిట్‌బ్యూరో సభ్యుడిగా, ఎన్ఆర్‌బి కార్యదర్శిగా బాధ్యతలు |
| **2004** | విలీనంలో ప్రముఖ పాత్ర, నూతన పార్టీ - సీపీఐ (మావోయిస్ట్) ఏర్పాటు తర్వాత సమైక్య కేంద్రకమిటీ, పోలిట్‌బ్యూరోలో సభ్యుడిగా, ఈఆర్‌బి సభ్యునిగా బాధ్యతలు |
| **2007** | ఐక్యతా కాంగ్రెస్ - 9వ కాంగ్రెస్‌లో కేంద్రకమిటీలోకి తిరిగి ఎన్నిక, పోలిట్‌బ్యూరోలో, ఈఆర్‌బిలో సభ్యునిగా బాధ్యతలు |
| **1993-11** | 18 యేళ్ల పాటు కేంద్రకమిటీలో బాధ్యతల నిర్వహణ |
| **2001-11** | పదకొండేళ్ల పాటు పోలిట్‌బ్యూరో సభ్యుడిగా బాధ్యతల నిర్వహణ |
| **2011** | నవంబర్ 24వ తేదీన అమరత్వం - పశ్చిమ బెంగాల్‌లోని పశ్చిమ మేదినీపూర్ జిల్లా బురిషోల్ అడవుల్లో కుశ్బొని వద్ద బూటకపు ఎన్‌కౌంటర్‌లో |

పార్టీ లేఖ : 1/2012

పార్టీ సభ్యులకు

# భారత విప్లవ మహో నాయకుడు, ప్రజాయుద్ధ సేనాని, సి.పి.ఐ. (మావోయిస్టు) పోలిట్‌బ్యూరో సభ్యుడు

# కామ్రేడ్ కోటేశ్వర్లు అమర్ రహే!

## విప్లవకారుల హత్యలతో ఉద్యమ పురోగమనాన్ని అడ్డుకోవడం కల్ల!



**కేంద్రకమిటీ**

**భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు)**

సాయుధమై కార్మిక-కర్షక పీడిత ప్రజలు భారత నూతన ప్రజాస్వామిక విప్లవాన్ని విజయపథంలో తప్పక పురోగమింపజేస్తారు. దీర్ఘకాల ప్రజాయుద్ధాన్ని దృఢసంకల్పంతో పురోగమింపజేయటం ద్వారా, వారి లోటును పూర్తి చేసుకుందాం. ప్రజలే చరిత్ర నిర్మాతలు. అంతిమ విజయం ప్రజలదే.

- ☆ ఐక్యతా కాంగ్రెస్-9వ కాంగ్రెస్ నిర్దేశించిన కేంద్ర, ప్రధాన, తక్షణ కర్తవ్యాన్ని నెరవేర్చి విముక్తి ప్రాంతాలను నిర్మిద్దాం!
- ☆ నాయకత్వాన్ని కాపాడుకుంటూ, పార్టీని బోల్షివిక్ తరహాలో శత్రువుకు అబేధ్యమైన రహస్య పార్టీగా తీర్చిదిద్దుదాం!
- ☆ శత్రు ఎల్ఐసి కుట్రలో భాగంగా సాగుతున్న ఫాసిస్టు గ్రీన్‌హంట్ దాడిని ఓడించడానికి అవిశ్రాంతంగా పోరాడుదాం! గెరిల్లా యుద్ధాన్ని తీవ్రతరం చేద్దాం!
- ☆ కామ్రేడ్ కోటేశ్వర్లు స్ఫూర్తితో మన పార్టీ పంథాపై దృఢంగా ఆధారపడి రకరకాల రివిజనిజానికీ, మితవాద అవకాశవాదం, అతివాద దుస్సాహసిక వాదాలకు వ్యతిరేకంగా పోరాడుదాం!
- ☆ లాల్‌గఢ్, నారాయణపట్నా నమూనాలో ప్రజా తిరుగుబాట్లని సృష్టిస్తూ ప్రజాపునాదిని పటిష్టం చేసుకుందాం!
- ☆ దీర్ఘకాల ప్రజాయుద్ధాన్ని పురోగమింపజేయటానికి బలమైన పట్టణోద్యమాన్ని, మైదానోద్యమాన్ని నిర్మిద్దాం! నూతన ప్రాంతాలకు, రంగాలకు విప్లవోద్యమాన్ని విస్తరింపజేద్దాం!

తేది : 14 జనవరి 2012

**కేంద్రకమిటీ**

**సిపిఐ (మావోయిస్టు)**

విప్లవోద్యమాన్ని సమూలంగా నిర్మూలించడానికి వేగిరపడుతున్నాడు. ఈ వేగిరపాటు ఏమాత్రం కాకతాళీయమైనది గాదు. ఇది దినదినం కొత్త రూపాలలో బద్దలవుతున్న ప్రపంచ ఆర్థిక సంక్షోభ పర్యవసానమే. ఈ సంక్షోభం పట్ల యావత్ ప్రపంచ ప్రజల నిరసన ఆగ్రహ జ్వాలలు మిన్నంటుతున్నాయి. వీటి ఫలితమే అరబ్ ప్రజా పోరాట వెల్లువలు, వివిధ జాతుల విముక్తి పోరాటాలు, యూరప్ ప్రజా ఆందోళనలు, 90 దేశాలకు అడవి మంటలా వ్యాపించిన 'ఆక్యుపై వాల్‌స్ట్రీట్' ఆందోళనలు, ఫిలిప్పైన్స్, ఇండియా తదితర దేశాలలో పురోగమిస్తున్న మావోయిస్టు ప్రజాయుద్ధాలు, మన దేశంలో పాలకవర్గాల దోపిడి, అణచివేత, బూటకపు అభివృద్ధి విధానాలకు వ్యతిరేకంగా భూమి, భుక్తి, విముక్తికై సాగుతున్న ప్రజాస్వామ్య, జాతి విముక్తి, విస్థాపన వ్యతిరేక ఆందోళనలు. ఆర్థిక సంక్షోభం విప్లవ సంక్షోభంగా మారకముందే ఈ ఆందోళనల్ని, ఉద్యమాల్ని మట్టుబెట్టి ఈ ప్రపంచాన్ని యథేచ్ఛగా కొల్లగొట్టాలనే కుట్రే సామ్రాజ్యవాదుల ఈ వేగిరపాటుకు అసలైన కారణం.

### ప్రియమైన కామ్రేడ్స్!

కామ్రేడ్ కోటేశ్వర్లు బూటకపు ఎన్‌కౌంటర్‌పై స్పష్టమైన వివరాలు మన కేంద్రకమిటీకి ఇంకా అందాల్సి ఉంది. ఈ ఘటన వెనక గల కారణాలు, అందుకు దారితీసిన పరిస్థితుల గురించి సిసి నిర్దిష్టంగా లోతుగా పరిశీలించాల్సి ఉంది. ఏది ఏమైనా సిసి 3వ మీటింగ్ తర్వాత ఒక పిబిఎం, ముగ్గురు సిసిఎంల అరెస్టు, మరో పిబిఎం కామ్రేడ్ కోటేశ్వర్లు హత్యతో మన పార్టీ తీవ్రంగా నష్టపోయింది. మన పార్టీ గత ఐదేళ్ల కాలంలో అత్యంత విలువైన కామ్రేడ్స్‌ను కోల్పోయింది. సుదీర్ఘ విప్లవోద్యమంలో అపార అనుభవాన్ని సంపాదించి ఆయా రంగాలలో నిష్ణాతులైన గొప్ప కామ్రేడ్స్‌నే కోల్పోయింది. వారంతా భారత విప్లవోద్యమ చరిత్రను మలుపు తిప్పిన మహత్తర నక్సల్బరీ ఉద్యమానికి వారసులు. శత్రువు కొనసాగిస్తున్న గ్రీన్ హంట్ సైనిక దాడులను ఎదుర్కొంటూ వివిధ సెక్షన్ల ప్రజలను సమీకరించి సంఘటితోద్యమ నిర్మాణానికి పూనుకొని పురోగమిస్తున్న తరుణంలో వారి అమరత్వం మనకు మరింత తీవ్రమైన నష్టం. ఉద్యమంలో వారి స్థానాల్ని భర్తీ చేయడం ఏమంత తేలికైన విషయం గాదు. అయితే వారంతా దీర్ఘకాల ప్రజాయుద్ధ కొలిమి నుండే ఉద్భవించి, అభివృద్ధి చెందారన్నది వాస్తవం. కఠోరమైన వర్గ పోరాటంలోనే వారు అంతగా రాటుదేలారు. ఇక ముందు కూడా ఇదే విధంగా ఇలాంటి ఎందరో విప్లవకారులు తప్పక తయారవుతూనే ఉంటారు. ప్రజలు, ప్రజా ఉద్యమాలే కామ్రేడ్ కోటేశ్వర్లు వంటి సాహసికులైన, అంకితభావం గల విప్లవకారుల్ని సృష్టించాయి. జగిత్యాల నుంచి జంగల్‌మహల్ అడవుల వరకూ ఆయన వెదజల్లిపోయిన విప్లవ పరిమళాలతో





# భారత విప్లవ మహా నాయకుడు, ప్రజాయుద్ధ సేనాని, సి.పి.ఐ. (మావోయిస్టు) పొలిట్‌బ్యూరో సభ్యుడు

# కామ్రేడ్ కోటేశ్వర్లు అమర్ రహే!

## విప్లవకారుల హత్యలతో ఉద్యమ పురోగమనాన్ని అడ్డుకోవడం కల్ల!

### ప్రియమైన కామ్రేడ్స్!

భారత విప్లవోద్యమంలో మరో విప్లవ సేనాని నేలకొరిగాడు. 2011 నవంబర్ 24 నాడు భారత విప్లవోద్యమ మహా నాయకుడు, సిపిఐ (మావోయిస్టు) పొలిట్‌బ్యూరో సభ్యుడు, మన ప్రియతమ కామ్రేడ్ మల్లోజుల కోటేశ్వర్లును మనం కోల్పోయాం. ఆ రోజు మన విప్లవోద్యమ చరిత్రలో మరో చీకటి దినంగా నిలిచిపోతుంది. విప్లవకారులపై దేశవ్యాప్త దమనకాండను, పీడిత ప్రజలకు వ్యతిరేకంగా అన్యాయమైన యుద్ధాన్ని సాగిస్తున్న ఫాసిస్టు సోనియా–మన్మోహన్–ప్రణబ్–చిదంబరం–జయరాం రమేశ్‌ల పాలక ముఠా, బెంగాల్ ముఖ్యమంత్రి మమత బెనర్జీతో కుమ్మక్కై కామ్రేడ్ మల్లోజుల కోటేశ్వర్లు హత్యకు కుట్రపూరిత 'కోవర్టు ఆపరేషన్' పథకాన్ని రూపొందించింది. కేంద్ర ఐబి, బెంగాల్ రాష్ట్ర ఇంటెలిజెన్స్ సమన్వయంతో కమాండో బలగాల హైకమాండ్‌లోని అతి క్రూరమైన అధికారులు, కోబ్రా సి.ఆర్.పి.ఎఫ్. డైరెక్టర్ జనరల్ విజయకుమార్ నేతృత్వంలో కౌంటర్ ఇన్‌సర్జెన్సీ ఎస్‌పి మనోజ్‌వర్మ సహాయంతో కోవర్టు పథకంతో నిరాయుధంగా ఆయనను పట్టుకొన్నారు. పిరికిపందలైన శత్రు కిరాయి సాయుధ హంతకుల ముఠా ఆయనని చెప్పనలవికాని విధంగా చిత్రహింసలకు గురిచేసి ఆయన దేహాన్ని అత్యంత దుర్మార్గంగా ఛిద్రం చేశారు. కుడి కన్నును పీకేశారు. ఆయన చేతివేళ్లను నరికారు. చేతులు, కాళ్లు విరిచారు. పక్కటెముకలు నుజ్జు–నుజ్జు

చేశారు. ఆయన నోటిలో తుపాకి తూటాను కాల్చి ముఖం గుర్తు పట్టలేని విధంగా చేశారు. పాదాలను కరెంట్ హీటర్‌తో కాల్చారు. కొన ఊపిరితో ఉన్న ఆయనను పశ్చిమ బెంగాల్‌లోని పశ్చిమ మేదినీపూర్ జిల్లా కుష్బోని అడవిలో బురిసోల్ వద్దకు తీసుకొచ్చి కాల్చిచంపి ఎన్‌కౌంటర్ కట్టుకథను ప్రచారం చేశారు. ప్రజల కోసం ప్రాణాలర్పించే విప్లవకారులు మృత్యుంజయులనీ, తుది విజయం ప్రజలదేనని, విప్లవ విజయాన్ని ఈ భూప్రపంచంపై ఏ శక్తీ ఆపలేదనీ, అంతిమ పతనం-వినాశనం దోపిడీ-పీడక వర్గాలదేననీ నినదిస్తూ మన ప్రియతమ నేత కామ్రేడ్ కిషన్‌జీ తుదిశ్వాస విడిచాడు.

కామ్రేడ్ కోటేశ్వర్లు గొప్ప విప్లవకారుడు. శత్రువు కొనసాగించిన హింసలకు చలించని ధీశాలి ఆయన. ఆయన తన నులివెచ్చని నెత్తుర్లిచ్చి పార్టీ రహస్యాలను కాపాడి విప్లవ బావుటాను సమున్నతంగా ఎత్తిపట్టి భావి తరాలకు ఆదర్శప్రాయంగా నిలిచాడు.

కామ్రేడ్ కోటేశ్వర్లు నక్సల్బరీ మలితరపు విప్లవకారుల్లో ఒకరు. నక్సల్బరీ సెట్‌బ్యాక్‌కి గురైనా ఆ గొప్ప విప్లవ తరంగం అందించిన పాఠాలతో ప్రభావితుడై, దేశంలో మరొక నూతన విప్లవ వెల్లువకు పార్టీ సన్నాహాలు చేస్తున్న రోజుల్లో రాజకీయ జీవితం ఆరంభించి, ఆ వెల్లువలో తానూ భాగమై, అది దేశమంతా వ్యాపిస్తూ ఉన్నత స్థాయి ప్రజాయుద్ధంగా ఎదుగుతున్నప్పుడు దానితో పాటు తానూ ఎదిగి దానికి నాయకుడిగా ఆ ఉద్యమాన్ని నడిపిన ప్రముఖులలో ఒకరిగా నిలిచాడు. కామ్రేడ్ కోటేశ్వర్లు 38 సంవత్సరాల అపార అనుభవంతో విప్లవోద్యమంతో పాటు అంచెలంచెలుగా ఎదిగి వచ్చి యావత్తు పార్టీ కేడర్ల విశ్వాసాన్ని చూరగొని దీర్ఘకాల ప్రజాయుద్ధ పంథాలో సాహసిక సేనానిగా నిలిచాడు. విప్లవోద్యమ విస్తరణలో భాగంగా అనేక ప్రాంతాలలో కృషి సల్పి ప్రజా ఉద్యమాలు నిర్మించిన నేత. పార్టీ అభివృద్ధి క్రమంలో అనేక బాధ్యతలు చేపట్టి విప్లవోద్యమాన్ని నూతన ఎత్తులకు తీసుకుపోవడంలో తాను శక్తివంచన లేకుండా కృషి చేశాడు. ఆ అమరవీరుడి అకుంఠిత విప్లవ దీక్ష-పట్టుదలలు, చొరవ-సమయస్ఫూర్తి, కామ్రేడ్లీ ప్రేమ-ఆప్యాయతలు, అంకితభావం, అధ్యయనశీలత, సేవాతత్పరత వంటి ఆదర్శాలు కమ్యూనిస్టు విప్లవకారులకు సదా అనుసరణీయం. ఆయన ప్రహ్లాద్, ప్రదీప్, శంకర్, రాంజీ, విమల్, కిషన్‌జీ సహా మరెన్నో పేర్లతో విప్లవోద్యమంలో తనదంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్నాడు. తొలి రోజుల్లో ఆయనను రైతాంగం, సన్నిహిత కామ్రేడ్స్ ప్రేమతో కోటి, కోటన్నగా పిలుచుకునేవాళ్లు. ఆ కామ్రేడ్ తుది వరకూ తను నమ్మిన విప్లవ సిద్ధాంతాల కోసం మొక్కవోని ధైర్యంతో పోరాడుతూ తన అమూల్యమైన సేవలను



సంఘాలు, అనేక మంది రచయితలు, కళాకారులు, విలేకర్లు, మీడియా మిత్రులు కోటేశ్వర్లు హత్యను నిందిస్తూ స్వతంత్ర న్యాయ విచారణ జరిపించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనేక మంది ప్రముఖులు పత్రికల్లో వ్యాసాలు రాశారు. ఈ నేపథ్యంలో జనవరి 15-22 మధ్య భారత ప్రజాయుద్ధానికి అంతర్జాతీయంగా సంఘీభావ వారం ప్రకటించారు. ఒక్క మాటలో చెప్పాలంటే దేశ విదేశాల్లోని శ్రామిక ప్రజానీకం, ప్రజాస్వామిక, విప్లవ శిబిరం అంతా దీన్ని తమ స్వంత నష్టంగా భావించాయి. ఇది తమ స్వంత బాధగా అనుభూతి చెందాయి.

ఈ సందర్భంగా మన పార్టీ తరపున ఈ సంస్థలకూ, వ్యక్తులకూ కేంద్రకమిటీ కృతజ్ఞతలు తెలియజేస్తున్నది. ఇలాంటి ప్రజాస్వామిక, విప్లవ చైతన్యం, సంఘీభావం ప్రపంచ కార్మికవర్గ ప్రజా వుద్యమాలకు నిరంతరం ప్రేరణనందిస్తూ వుంటుంది.

దేశంలోని అన్ని రాష్ట్రాల్లోనూ, గెరిల్లా జోన్లలోనూ యావత్తు పార్టీ, పీఎల్‌జీఏ, ప్రజలు కన్నీటిని తుడుచుకొని అసంపూర్తిగా మిగిలిన కామ్రేడ్ కోటేశ్వర్లు ఆశయాన్ని సాధించడం కోసం ప్రజాయుద్ధాన్ని దేశం నలుమూలలకూ వ్యాపింపజేస్తామని, వేల-లక్షల-కోట్ల ప్రజల్ని విప్లవోద్యమంలోకి సమీకరిస్తామని, వేలాది 'కోటేశ్వర్ల'ను, అనేక 'లాల్‌గఢ్‌లను' 'నారాయణపట్నాలను' సృష్టిస్తామని ప్రతిన బూనారు. ఈ హంతక దుష్ట రాజ్యాన్ని నాశనం చేసి నూతన ప్రజాస్వామిక విప్లవాన్ని విజయవంతం చేస్తామని శపథం చేశారు.

## కామ్రేడ్ కోటేశ్వర్లు ఆశయాలను సమున్నతంగా ఎత్తిపడదాం!
## వేలాది కోటేశ్వర్లను సృష్టించేందుకు ప్రజాయుద్ధాన్ని తీవ్రతరం చేద్దాం!

కామ్రేడ్ కోటేశ్వర్లు వర్గపోరాటంలో కాకలుతీరిన యోధుడు. ఆయన పార్టీలో చేరినప్పటి నుండి అనేక ఆటుపోట్ల నడుమ పనిచేస్తూ ఉద్యమ ఎగుడు-దిగుళ్లలో, మలుపులు-మెలికలలో భాగమై రాటుదేలిన కామ్రేడ్. సుమారు నాలుగు దశాబ్దాలుగా విప్లవోద్యమంలో వేలాది మంది కార్యకర్తలు, వందలాది మంది నాయకత్వం - వీరిలో ఎందరో తనతో కలిసి పనిచేసిన సహచరులు నేలకొరిగిపోతుంటే అడుగడుగునా ప్రమాదాలు పొంచి ఉన్న, తీవ్ర నిర్బంధం కొనసాగుతున్న పరిస్థితుల్లోనే అత్యంత సాహసోపేతంగా, దృఢంగా నిలిచి దేశంలోని వివిధ ప్రాంతాలలో ఉద్యమానికి నాయకత్వాన్ని అందించాడు. ఫాసిస్టు నిర్బంధకాండ-హత్యాకాండ నడుమనే అచంచలంగా నిలిచి పనిచేశాడు. ఆయన అమరత్వంతో భారత విప్లవోద్యమానికి తీవ్ర నష్టం జరిగింది.

కామ్రేడ్స్! కామ్రేడ్ కోటేశ్వర్లును హత్య చేశానని శత్రువు సంబరపడుతున్నాడు. మన

రంగంలో విశేష కృషి చేశాడు. ఈఆర్‌బి అధికార ప్రతినిధిగా ఉంటూ పిబి సభ్యుడుగా కేంద్రకమిటీ వైఖరులను ఆయా సందర్భాలలో పత్రికా ప్రకటనలు, ఇంటర్వ్యూల ద్వారా వెల్లడించాడు.

ఆయన తొలినాళ్ల నుంచీ కేడర్లకు రాజకీయ శిక్షణా తరగతులు నిర్వహించి వాళ్ల ఎదుగుదలకు చాలా కృషి చేశాడు. 1996లో ఆయన కేంద్ర రాజకీయ పాఠశాల, స్కోప్‌ల బాధ్యతలు చేపట్టిన తర్వాత నాయకత్వ కేడర్లకు సిద్ధాంత బోధనపై కేంద్రీకరించి బోధనా క్యాంపెయిన్‌కు ప్లాన్ చేశాడు. ఎంపిక చేసిన విషయాలపై టీచర్లతో కలిసి నోట్సులు తయారు చేయడంలో పాలుపంచుకుని వాటిని పార్టీకి అందించాడు.

## పార్టీ శ్రేణుల విశ్వాసం చూరగొన్న ప్రియతమ నాయకుడు

కామ్రేడ్ కోటేశ్వర్లు 38 సంవత్సరాల విప్లవ జీవితంలో వేలాది మంది పార్టీ కేడర్ల అభిమానాన్ని చూరగొన్న నాయకుడు. ప్రజల అమితమైన ప్రేమను పొందినవాడు. ఆయన కేడర్ల అవసరాలను అడిగి తెలుసుకునేవాడు. తనకు పరిచయం ఉన్న కేడర్ల అవసరాలను గుర్తు పెట్టుకొని తీర్చేవాడు. అందుబాటులో ఉన్న కామ్రేడ్స్‌ను తప్పనిసరిగా కలిసేవాడు. వీలు కానపుడు వాళ్లను ఉత్తరాల ద్వారా పలకరించేవాడు. తన సన్నిహిత సహచరుల నుండి, గెరిల్లాల నుండి వాళ్ల ప్రజాయుద్ధ అనుభవాలను అడిగి తెలుసుకునేవాడు. ఆయనను కలవడం అంటే తమకు ఎంతో ఇష్టమైన, తమను ప్రేమించే ఒక గొప్ప రాజకీయ గురువుతో కలిసి మాట్లాడినట్లుగా, తమకు తెలవనివి ఎన్నో తెలుసుకున్నట్టుగా, తమ లోపాలను గుర్తించినట్లుగా, తమ మంచిని భుజం తట్టి ప్రోత్సహించి మోటివేట్ చేసినట్టుగా కామ్రేడ్స్‌కు మర్చిపోలేని అనుభూతి కలిగేది. విప్లవోద్యమంలో క్షతగాత్రులైనవారి పట్ల ప్రత్యేక శ్రద్ధతో వైద్యం చేయించేవాడు. వారి శారీరక స్థితికి తగిన పని కల్పించడం, వారికి ధైర్యాన్ని చెప్పడం ఆయన నుంచి నేర్చుకోవల్సిందే. సమస్యలతో సతమతమయ్యే కామ్రేడ్స్ ఆ క్షణాన తమ మధ్య కోటన్న ఉండాలని కోరుకునేవారు లేదా ఆయన ఊరడిస్తూ, కొత్త ఆశలు నింపుతూ రాసిన ఉత్తరాలను పదే పదే చదువుకొని స్ఫూర్తిని నింపుకునేవాళ్లు.

## కామ్రేడ్ కోటేశ్వర్లు హత్యకు వ్యతిరేకంగా పెల్లుబికిన నిరసన

కామ్రేడ్ కోటేశ్వర్లు దారుణ హత్య వార్త వినగానే దేశ విదేశాల్లో మావోయిస్టు పార్టీలు, సంస్థలు, ప్రజాస్వామిక, ప్రగతిశీల, విప్లవ సంఘాలు, శాంతికాముకులు భారత ప్రభుత్వంపై, పశ్చిమ బెంగాల్ మమతా బెనర్జీ ప్రభుత్వంపై తమ క్రోధాన్ని, నిరసనను ప్రకటించారు. ఈ హంతక చర్యను ముక్తకంఠంతో ఖండించారు. కామ్రేడ్ కోటేశ్వర్లు హత్య పట్ల సంతాపం తెలుపుతూ మన పార్టీకి సందేశాలు పంపారు. అనేక మానవహక్కుల సంఘాలు, ప్రజాస్వామిక



విప్లవోద్యమానికి నిస్వార్థంగా అంకితం చేశాడు. భారత విప్లవోద్యమ త్యాగాల చరిత్రలో తన పేరును రక్తాక్షరాలతో చిరస్మరణీయంగా నిలుపుకొని, తరతరాలకు ఆదర్శప్రాయమై పోరాట స్ఫూర్తిని అందించాడు.

తన సుదీర్ఘ విప్లవ జీవితంలో అనేక రంగాలలో ప్రముఖ పాత్రను నిర్వహించి, తన సర్వస్వాన్ని దేశ విముక్తికి ధారపోసి చివరికి చారిత్రాత్మకమైన లాల్‌గఢ్ పోరుగడ్డపై తన రక్తం చిందించాడు. అమరుడు కామ్రేడ్ కోటేశ్వర్లుకు యావత్తు పార్టీ, ప్రజా విముక్తి గెరిల్లా సేన, విప్లవ జనతన సర్కార్లు, విప్లవ ప్రజా సంఘాలు, విప్లవ ప్రజానీకం తరపున మన కేంద్రకమిటీ శోక సంతప్త హృదయంతో, అశ్రునయనాలతో సగౌరవంగా, వినమ్రంగా తలవంచి అరుణారుణ జోహార్లు పలుకుతున్నది. ఆయన అందించిన ఉద్యమ అనుభవాల నుండి నేర్చుకుంటూ, ఆయన నెలకొల్పిన ఆదర్శాలతో ఉత్తేజితులమై ఆయన ఆశయ పరిపూర్తికి అకుంఠిత దీక్షతో కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేస్తున్నది. విప్లవ ప్రజా పోరాటాల్ని, ప్రజా ప్రతిఘటనా ఉద్యమాల్ని, ప్రజాయుద్ధాన్ని తీవ్రతరం చేస్తుందని శపథం చేస్తోంది. నేడు శత్రు వర్గాలు కోటేశ్వర్లును హత్య చేసి విప్లవోద్యమంపై తీవ్రమైన దెబ్బతీశామని పండుగ చేసుకుంటున్నాయి. అయితే మనం కన్నీటిని తుడుచుకొని పీడిత ప్రజల తరఫునా, విప్లవ శిబిరం తరఫునా ఈ సవాలును ధైర్యంగా స్వీకరిద్దాం. దేశంలో మావోయిస్టు ప్రజాయుద్ధాన్ని నలుమూలలా విస్తరింపజేసి ఉన్నత శిఖరాలకు ఎదిగించి, కోటేశ్వర్లు హత్యకు తప్పక ప్రతీకారం తీర్చుకుంటామని శత్రువులకు మనం స్పష్టంగా ప్రకటిద్దాం. మన హృదయాంతరాల నుండి పొంగిపొరలి వస్తున్న పెనుదుఃఖాన్ని, ఎగిసిపడుతున్న కన్నీటిధారల నాపుకొని, చెలరేగే వర్గకసి మంటల్లో ఈ దుర్మార్గ దోపిడీ వ్యవస్థని భస్మీపటలం చేసి అమరుడు ప్రియ కామ్రేడ్ కోటేశ్వర్లు ఆశయం సాధిస్తామనీ, అందుకు ఆయన్నీ, అమరులందరినీ ఆదర్శంగా తీసుకొని సర్వస్వాన్నీ త్యాగం చేస్తామని బిగిపిడికిళ్లతో మరోసారి శపథం చేద్దాం.

ఆయన మరణంతో కడుపు శోకానికి గురైన ఆయన తల్లి మధురమ్మకు, ఆయన జీవన సహచరికి, మిగతా కుటుంబ సభ్యులకు, బంధువులకు, ఆయనతో కలిసి పని చేసిన కామ్రేడ్సందరికీ ఈ సందర్భంగా కేంద్రకమిటీ ప్రగాఢ సంతాపాన్ని తెలుపుతున్నది. ఆయన అమరత్వంతో అప్పున్ని కోల్పోయి దుఃఖసాగరంలో మునిగిపోయిన పార్టీ శ్రేణులతో, విప్లవ ప్రజానీకంతో, ఆయన మిత్రులందరితో కేంద్రకమిటీ దుఃఖాన్ని పంచుకుంటున్నది. మన ప్రియతమ కామ్రేడ్ కోటేశ్వర్లును పొట్టన బెట్టుకున్న హంతకులే మన కన్నీళ్లకు, కష్టాలకు,

బాధలకు కూడా కారకులు. వారికి వ్యతిరేకంగా మీరంతా రెట్టించిన కసితో, దృఢ సంకల్పంతో పోరాడాలని కేంద్రకమిటీ పిలుపు నిస్తున్నది.

విప్లవం కోసం తన సర్వస్వం త్యాగం చేసి, శత్రు శిబిరంలో సైతం సింహనాదం చేస్తూ బిగిపిడికిలి పట్టు సడలకుండా చివరి నెత్తుటి బొట్టు వరకూ పోరాడిన కామ్రేడ్ మల్లోఝుల కోటేశ్వర్లు సుదీర్ఘ విప్లవ జీవితంలోని ప్రముఖ ఘట్టాలను ఇక్కడ సంక్షిప్తంగా చూద్దాం.

## కుటుంబ నేపథ్యం

కామ్రేడ్ కోటేశ్వర్లు కరీంనగర్ జిల్లా పెద్దపల్లి పట్టణంలో 1954 నవంబర్ 26 నాడు జన్మించాడు. ఆయన తండ్రి మల్లోఝుల వెంకటయ్య. భారత స్వాతంత్ర్యోద్యమంలో చురుగ్గా పాల్గొని తెలంగాణలో నైజాం వ్యతిరేక పోరాటానికి అండగా నిల్చిన కాంగ్రెస్‌వాది. ఆయన తల్లి మధురమ్మ. భర్త రాజకీయాల ప్రభావంతో అభ్యుదయ భావాలను పెంచుకొంది. వాళ్లు తమ పిల్లలను ఎంతో కష్టపడి చదివిస్తూ, వారిని ప్రజాస్వామిక భావాలతో ప్రభావితుల్ని చేస్తూ పెంచి పెద్ద చేశారు. కామ్రేడ్ కోటేశ్వర్లు హైస్కూల్ (11వ తరగతి) వరకు పెద్దపల్లిలోనే చదివాడు. తన తండ్రి ప్రోత్సాహంతో ప్రగతిశీల రచయితల రచనలను చదివి బాల్యంలోనే ఫ్యూడల్ వ్యతిరేక, ప్రగతిశీల భావాలను అలవర్చుకున్నాడు. ఆ తర్వాతి కాలంలో కామ్రేడ్ కోటేశ్వర్లు విస్తృతంగా విప్లవ కార్యకలాపాలు కొనసాగించినప్పుడు కూడా తనకు ఎల్లప్పుడూ తల్లిదండ్రుల నుంచి, బంధువుల నుంచి అన్ని విధాలా విప్లవ సానుభూతి, నైతిక సమర్థన, సహాయ సహకారాలు లభిస్తూ వచ్చాయి. ఎమర్జెన్సీ తర్వాత లభించిన లీగల్ అవకాశాల సమయంలో వారి ఇల్లు ఒక విప్లవ కేంద్రంగా కూడా ఉండింది. ఆ రోజుల్లో వారింటికి చాలా మంది కామ్రేడ్స్ వచ్చి పోతుండేవారు. వారందరికీ వారు తల్లిదండ్రులే. వారు అందరినీ తమ పిల్లలుగానే ప్రేమించారు, సహకరించారు. పోలీసులు ఆ కుటుంబాన్ని తీవ్ర నిర్బంధానికి గురిచేసి వారి ఇంటిని రెండు సార్లు కూల్చినా శత్రు కౌన్సిలింగ్‌లకు వారు లొంగలేదు. ఆ రూపంలో జిల్లా విప్లవోద్యమ నిర్మాణానికి వారి తోడ్పాటు ఉంది. కోటేశ్వర్లు ఒక విప్లవకారునిగా రూపొంది ఎదగడంలో వారు అందించిన ప్రోత్సాహం విశేషమైనది.

## విద్యార్థి దశలో ఉద్యమాల్లోకి....

తండ్రిలా కోటేశ్వర్లులో కూడా దేశభక్తి భావాలు మెండుగా ఉండేవి. ఆయన హైస్కూల్ విద్య పూర్తయ్యే నాటికి, 1969లో ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమం వెల్లువలా ముందుకొచ్చి



కేంద్ర అర్ధ సైనిక బలగాలు హర్మద్ వాహిని కలిసి దాడులను తీవ్రం చేశారు. హత్యలు, అత్యాచారాలు, గృహ దహనాలు, విధ్వంసానికి పాల్పడ్డారు. అయినప్పటికీ ప్రజలు ఏమాత్రం వెరవకుండా వారితో సాహసంగా తలపడ్డారు. పోలీసు, పారామిలటరీ బలగాలకు వ్యతిరేకంగా పిఎల్‌జిఏ బలగాలు, సిద్ధూ–కానూ జన్ మిలీషియా నేతృత్వంలో ఆంబుష్‌లు, రెయిడ్లు నిర్వహించటం ద్వారా గెరిల్లా యుద్ధాన్ని తీవ్రతరం చేశారు. సిల్దా రెయిడ్‌లో 24 మంది ఈస్టర్న్ ఫ్రాంటియర్ రైఫిల్స్ జవాన్లను మట్టిగరిపించి ప్రజా బలాన్ని చాటిచెప్పారు. గ్రామాల్లో అత్యాచార కోటలుగా మారిన సిపిఎం కార్యాలయాలను ప్రజలు కసితో కూల్చివేశారు. శత్రు మానసిక యుద్ధానికి వ్యతిరేకంగా ప్రచార యుద్ధాన్ని నిర్వహించారు. ప్రజల కనీస అవసరాలను తీర్చడానికి పాఠశాలలు, ఆసుపత్రులు, రక్షిత నీటి వసతులు, చివరకు ప్రజా పంపిణి వ్యవస్థను సైతం స్వాధీనం చేసుకోవడం వరకు ప్రజలు చేపట్టారు. లాల్‌గఢ్ ప్రజా పోరాటం సిపిఎం అధికార కేంద్రంలో ప్రకంపనాలను సృష్టించింది. లాల్‌గఢ్ ప్రజా పోరాటానికి అండగా దేశవ్యాప్తంగా సంఘీభావోద్యమం ప్రబలింది. అంతర్జాతీయ సంఘీభావం వ్యక్తమైంది. బీజరూపంలో లాల్‌గఢ్‌లో ప్రజాపాలన ఉనికిలోకి వచ్చింది. ఈ లాల్‌గఢ్ ప్రజా తిరుగుబాటును సరైన దిశలో నడిపించడంలో, ప్రజా విముక్తి గెరిల్లా సైన్యాన్ని, పార్టీని, ప్రజాసంఘాలను, ప్రజాపునాదిని బలోపేతం చేస్తూ దానిని విముక్తి ప్రాంత లక్ష్యంతో పురోగమింపజేసేందుకు తగిన ఎత్తుగడలను చేపట్టి ఆచరణలో అమలు చేయడంలో, పిఎల్‌జిఏను సాయుధం చేయడంలో, గెరిల్లాలకు శిక్షణ నిచ్చి గెరిల్లాయుద్ధ మెళకువలను నేర్పడంలో కామ్రేడ్ కోటేశ్వర్లు ప్రధాన భూమిక నిర్వహించాడు. లాల్‌గఢ్ ఉద్యమాన్ని ఒక నమూనాగా దేశ చిత్రపటంపై నిలపడంలో ఆయన కృషి నుంచి విప్లవకారులు నేర్చుకోవాలి.

## సిద్ధాంత, రాజకీయ, ప్రచార, సాహితీ రంగాల్లో అవిరళ కృషి

కామ్రేడ్ కోటేశ్వర్లు పార్టీ మౌలిక డాక్యుమెంట్లను సుసంపన్నం చేయడంలో, పార్టీ పాలసీ డాక్యుమెంట్లను రూపొందించడంలో ముఖ్యమైన పాత్ర నిర్వహించాడు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి నాయకత్వం వహిస్తున్నప్పుడు, బెంగాల్ రాష్ట్ర ఇన్‌చార్జ్‌గా నాయకత్వం వహిస్తున్నప్పుడు, సిసి/పిబి మెంబర్ బాధ్యతల్లోనూ ఆయన పార్టీ అంతరంగిక సర్క్యులర్లు, లెటర్లు రూపొందించడంలో ప్రముఖ పాత్ర వహించాడు. క్రాంతి, రాడికల్ మార్చ్, కార్మిక పథం, ప్రభాత్, పీపుల్స్‌వార్, వ్యాన్‌గార్డ్, అవామీ జంగ్ పత్రికలు, బెంగాల్ రాష్ట్ర పత్రికలను నడపడంలో చురుకుగా పనిచేశాడు. మితవాద అవకాశవాదులకు వ్యతిరేకంగా, సి.పి.ఎం. నయా రివిజనిజానికి వ్యతిరేకంగా రాజకీయ చర్చలు నిర్వహించడంలో విశేష కృషి చేశాడు. గోదావరి, అసిధార, బాబు, అన్న, ఒక కొడుకు తదితర కలం పేర్లతో ఆయన చాలా కవితలు రాశాడు. ప్రచార

దేశంలో ప్రధానంగా నూటికి 70 మందిగా వున్న రైతుల పంట భూములను కబళిస్తూ వారికి జీవన్మరణ సమస్యగా పరిణమించాయి. అపారమైన, అమూల్యమైన దేశ ప్రాకృతిక వనరులను తమ చిత్తానుసారంగా కొల్లగొట్టుకపోవడానికి సింగూర్‌లో టాటా నానో, నందిగ్రామ్‌లో సలేం కెమికల్ హబ్, లాల్‌గఢ్‌లో జిందల్ స్టీల్ పరిశ్రమల నిర్మాణానికి పంట భూముల స్వాధీనాన్ని అక్కడి రైతాంగం వ్యతిరేకించింది. ప్రాణాలైనా ఇస్తాం కానీ పంట భూములను వదిలేది లేదని పోరాట మార్గాన్ని ఎంచుకుంది. నందిగ్రామ్‌లో రైతాంగం బియుపిసిని ఏర్పాటు చేసుకొని సమరశీల పోరాటం సాగించారు. రైతాంగాన్ని హత్య చేయడం, వారి శవాలను మాయం చేయడం, మహిళలపై అత్యాచారాలకు పాల్పడడం, అరెస్టులు, జైళ్లు, చిత్రహింసలు ఎన్నెన్నో ఘాతుకాలను రైతాంగం ఎదుర్కొంటూ తమ భూముల కోసం పార్టీ నాయకత్వంలో సాయుధంగా ప్రతిఘటించారు. మన పార్టీ నందిగ్రామ్ ప్రజల సాయుధ ప్రతిఘటనకు నాయకత్వం వహిస్తూ విశాల ఐక్యసంఘటన నిర్మాణంలో భాగంగా ప్రజల సమస్యలపై కలిసి రాగల శక్తులన్నింటితో సమైక్యమైంది. నందిగ్రామ్ ప్రజా పోరాటానికి సంఘీభావంగా కలకత్తాలోని విద్యార్థులు, రాష్ట్రంలోని మేధావులతో సహా దేశవ్యాప్తంగా ప్రజాస్వామికవాదులు కదిలారు. సింగూర్, నందిగ్రామ్‌ల ప్రజాశక్తి ముందు బుద్ధదేవ్ ప్రభుత్వం తోక ముడిచి టాటా నానో కార్ల కంపెనీని, సలేం కెమికల్ హబ్‌ను రద్దు చేసుకోక తప్పలేదు. ఈ ప్రజా పోరాటాల్ని సరైన దిశలో విజయం వైపు నడపడానికి కామ్రేడ్ కోటేశ్వర్లు అహర్నిశలు కృషి చేశాడు.

జిందల్ స్టీల్ పరిశ్రమ స్థాపన కోసం శంకుస్థాపన జరిపి తిరిగి వస్తున్న జిందల్, రాష్ట్ర ముఖ్యమంత్రి బుద్ధదేవ్ భట్టాచార్య, కేంద్ర స్టీల్ శాఖ మంత్రి రాంవిలాస్ పాశ్వాన్‌ల కాన్వాయిపై పిఎల్‌జిఏ గెరిల్లాలు 2008 నవంబర్ 2న మెరుపుదాడి చేసి మందుపాతర విస్ఫోటనం జరిపారు. ఈ సాకుతో రాజ్యం లాల్‌గఢ్‌పై విరుచుకపడింది. పోలీసు బలగాల అత్యాచారాలను ప్రజలు పోలీసు అత్యాచారాల వ్యతిరేక ప్రజా కమిటీ (పిసిఏపిఏ) నాయకత్వంలో ప్రతిఘటించారు. గ్రామగ్రామాన వందలాది మంది ప్రజలు సంఘటితమై తమ న్యాయమైన డిమాండ్లపై పెద్దయెత్తున ప్రజా ఆందోళనను చేపట్టారు. పోలీసులను అడ్డుకోవడానికి రోడ్లు తవ్వారు. వేల సంఖ్యలో నిరసన ర్యాలీలు నిర్వహించారు. ప్రజలు ఆరంధన్ (సామూహిక ఉపవాసం) కార్యక్రమం వంటి శాంతియుత పోరాటాలు మొదలు అనేక చోట్ల సాయుధంగా పోరాడారు. సిద్ధూ-కానూ జన్ మిలీషియాను ఏర్పర్చుకున్నారు. యావత్తు జంగల్ మహల్ ప్రాంతం సమరశీల ప్రజా ఆందోళనలతో అట్టుడికిపోయింది. ఆ ప్రాంతంలో దశాబ్దాలుగా దుష్టపాలనకు కుఖ్యాతి గాంచిన 'మార్క్సిస్టులు' ఈ విప్లవ ప్రజా ఆందోళనలతో ఖంగుతిన్నారు. దానిని అడ్డుకోవడానికి హర్మద్ వాహిని తదితర గూండా బలగాలతో సాయుధ దాడులకు దిగారు. రాష్ట్ర పోలీసులు,



యువతరాన్ని ముంచెత్తింది. యువకుడైన కోటేశ్వర్లు అందులో చాలా మిలిటెంట్‌గా పాల్గొన్నాడు. పెద్దపల్లి పట్టణంలో ప్రత్యేక తెలంగాణ ఉద్యమ విద్యార్థి నాయకులలో ఒకడిగా ఎదిగాడు.

కామ్రేడ్ కోటేశ్వర్లు చదువులో చురుకైనవాడు. గణితం ఆయనకు ఇష్టమైన సబ్జెక్టు. విద్యార్థుల్లో మంచి పేరుండేది. పెద్దపల్లిలో హైస్కూల్ చదువు పూర్తి చేసుకున్న కోటేశ్వర్లు, పై చదువుల కోసం జిల్లా ముఖ్య పట్టణం కరీంనగర్‌కు వెళ్లాడు. అక్కడ పియుసిలో చేరిన కోటేశ్వర్లుకు విప్లవ రాజకీయాలతో, సాహితీ మిత్రులతో పరిచయం ఏర్పడింది. ఏటేటా విప్లవ రాజకీయాలతో సంబంధాలు చిక్కనవసాగాయి. పియుసిలో మంచి మార్కులతో ఉత్తీర్ణుడై బి.ఎస్‌సి. (గణితం)లో చేరి 1974లో డిగ్రీ పూర్తి చేశాడు. అనంతరం హైదరాబాద్ ఉస్మానియా యూనివర్సిటీలో న్యాయ శాస్త్ర విద్యలో చేరాడు.

1973లోనే ఆయన తన విప్లవ మిత్ర బృందంతో కలసి బూటకపు స్వాతంత్ర్య దిన వేడుకలను బహిష్కరిస్తూ కాలేజీలో 'జాతీయ' జెండాను తగులబెట్టి అరెస్టయ్యాడు. 1974లో విప్లవ విదార్థి సంఘ నిర్మాణ కృషిలో భాగమై జిల్లాలో బలమైన విప్లవ విద్యార్థి సంఘ నిర్మాణానికి పునాదులు వేశాడు. విప్లవ విద్యార్థి ఉద్యమంలో చురుగ్గా పాల్గొంటూ తన చదువును మధ్యలోనే వదిలి పూర్తికాలం పార్టీ కార్యకర్తగా అభివృద్ధి అయ్యాడు. 1975లో రాడికల్ విదార్థి సంఘ నిర్మాణం తర్వాత జిల్లాలో విద్యార్థి ఉద్యమ విస్తరణకు కృషి చేశాడు. అప్పటికే రాష్ట్రంలో ఏర్పడి విప్లవోద్యమ నిర్మాణంలో నిమగ్నమైన విప్లవ సాహితీ, సాంస్కృతిక సంస్థలతో సంబంధాలు ఏర్పర్చుకున్న కోటన్న, నూతనంగా ఉనికిలోకి వచ్చి విస్తరిస్తున్న పౌరహక్కుల ఉద్యమంలో కూడా భాగస్వామి అయి జిల్లాలో వాటి నిర్మాణానికి పూనుకున్నాడు. ఆదిలాబాద్ జిల్లాలో విప్లవోద్యమంతో సంబంధాలు కలిగి ఉండి స్థానిక ప్రజాద్రోహి ఖతం కేసులో ముద్దాయిలుగా అరెస్టయిన కామ్రేడ్స్ భూమయ్య, కిష్టాగౌడ్‌లకు విధించిన ఉరిశిక్షలకు వ్యతిరేకంగా రాష్ట్రవ్యాప్తంగా సాగిన ఆందోళనలో కామ్రేడ్ కోటేశ్వర్లు పాల్గొనడమే గాకుండా జిల్లాలో విద్యార్థులను అందులో భాగం చేశాడు.

1975 జూన్ 26 దేశంలో అత్యవసర పరిస్థితి (ఎమర్జెన్సీ)ని ప్రకటించిన రోజు. అప్పటి దేశ ప్రధాని ఇందిరా గాంధీ అతి ఫాసిస్టు పద్ధతులలో దేశవ్యాప్తంగా పాలకవర్గ రాజకీయ ప్రతిపక్షాలను సహితం మినహాయించకుండా తన ప్రత్యర్థులందరినీ వేలసంఖ్యలో జైలుపాలు జేసింది. దేశాన్నే జైలుగా మార్చింది. నక్సల్బరీ నాటి అతివాద ఎత్తుగడల నుంచి బయటపడుతూ విప్లవ ప్రజా ఉద్యమ నిర్మాణ కృషిలో మన పార్టీ సీరియస్‌గా నిమగ్నమైన ఫలితంగా

ఉనికిలోకి వచ్చిన ప్రజా నిర్మాణాలపై అనతి కాలంలోనే ఎమర్జెన్సీ ఫాసిస్టు నిర్బంధ వేటు పడింది. ఎమర్జెన్సీ కాలంలో విప్లవ పార్టీలు, విప్లవ ప్రజా నిర్మాణాలన్నీ నిషేధానికి గురై అజ్ఞాతం కాక తప్పలేదు. ఆ సమయంలో కామ్రేడ్ కోటేశ్వర్లు కూడా అజ్ఞాత జీవితానికి వెళ్లాడు. ఎమర్జెన్సీ చీకటి పాలనలో ఆయన జిల్లాలోని సిరిసిల్ల తాలూకా వేములవాడ గ్రామీణ ప్రాంతంలోని రైతాంగంలో పనిచేస్తూ వ్యవసాయ విప్లవ తొలి పాఠాలు నేర్చుకున్నాడు. ఎమర్జెన్సీ కాలంలో రహస్య పార్టీ నాయకత్వంతో రెగ్యులర్ సంబంధాలు లేకపోవడంతో, కేవలం విప్లవాభిమానులు ఇచ్చే కొద్దిపాటి చందాలపై ఆధారపడి దైనందిన అవసరాలు, ప్రయాణ ఖర్చులు వెళ్లదీసుకుంటూ, తమ ఉనికి శత్రువుకు ఎక్కడా పొక్కకుండా చూసుకుంటూ ఆనాటి కేడర్లు బోల్షివిక్ పట్టుదలతో విప్లవ జీవితాన్ని కొనసాగించారు. చాలా కాలం తమ మిత్రుల వద్ద, బంధువుల వద్ద ఆశ్రయం పొందుతూ వారిని విప్లవాభిమానులుగా మలచడమే గాకుండా తనతో పాటు తన తమ్ముని విప్లవోద్యమంలో భాగం చేయడంలో కామ్రేడ్ కోటేశ్వర్లు విప్లవకర పాత్ర పోషించాడు. ఎమర్జెన్సీలో పోలీసులు గిరాయిపల్లి బూటకపు ఎన్‌కౌంటర్‌లో కామ్రేడ్స్ సూరపనేని జనార్ధన్, సుధాకర్, ఆనందరావు, మురళీమోహన్‌లను కాల్చిచంపిన నేపథ్యంలో విప్లవకారులంతా అత్యంత రహస్యంగా తమ కార్యకలాపాలు కొనసాగించాల్సి వచ్చింది. ఎమర్జెన్సీ ఎత్తివేసిన వెంటనే విప్లవ కార్యకలాపాలను విస్తృతం చేసే క్రమంలో సిరిసిల్లా ప్రాంతంలోని మరిగడ్డ వద్ద కామ్రేడ్ కోటేశ్వర్లు అరెస్టయ్యాడు. వరంగల్ సెంట్రల్ జైలులో కొద్ది నెలల జైలు జీవితం తర్వాత బెయిల్‌పై విడుదలయ్యాడు.

## పార్టీ పునర్నిర్మాణం – 1977 తెలంగాణా రీజినల్ కాన్ఫరెన్స్

నక్సల్బరీ, శ్రీకాకుళం సెట్‌బ్యాక్‌ను అధిగమించడానికి 'గతాన్ని సమీక్షించి సాయుధ పోరాటాన్ని పురోగమింపజేద్దాం' (ఆత్మవిమర్శనా రిపోర్టు–ఎస్‌సిఆర్) అనే డాక్యుమెంట్‌లో మునుపటి పీపుల్స్‌వార్ స్రవంతిలోని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రకమిటీ (ఏపిఎస్‌సి) ఆనాటి మహత్తర విప్లవ వెల్లువ అందించిన విలువైన పాజిటివ్, నెగెటివ్ పాఠాలను క్రోడీకరించింది. ఆ గుణపాఠాలపై ఆధారపడి ఉద్యమ పునర్నిర్మాణానికి మిగిలి ఉన్న పరిమితమైన స్వీయాత్మక శక్తులపై ఆధారపడి సైద్ధాంతిక, రాజకీయ, నిర్మాణ కృషి సాగించటం ద్వారానే తిరిగి మరో నూతన విప్లవ వెల్లువను సృష్టించగలుగుతామనే నిర్ధారణకు వచ్చి, మితవాద అవకాశవాదానికి వ్యతిరేకంగా తీవ్రమైన పోరాటం సాగిస్తూ ఆ దిశలో పార్టీ తన కృషిని కేంద్రీకరించింది. ఎస్‌సిఆర్ డాక్యుమెంట్ మన అతివాద ఎత్తుగడలను మార్చుకునేలా చేసింది. మన కార్యాచరణను సరైన దిశలోకి మలుపు



పొందుపర్చడంలో కామ్రేడ్ కోటేశ్వర్లు కృషి చేశాడు. భారత విప్లవోద్యమ చరిత్ర పుటల్లో కమ్యూనిస్టు విప్లవకారుల ఐక్యతా కృషిలో కామ్రేడ్ కోటేశ్వర్లు పేరు ప్రముఖంగా నిలుస్తుంది.

## సౌహార్ద సంబంధాల ప్రగతిలో

భారతదేశంలోని వివిధ ప్రాంతాలలో పెంపొందుతున్న విప్లవోద్యమం, నేపాల్‌లో వేగంగా ముందుకు వచ్చిన ప్రజాయుద్ధం ఆధారంగా దక్షిణాసియాలో ఒక విప్లవ సమన్వయ కేంద్రాన్ని నిర్మించే దిశలో మన పార్టీ చొరవతో కృషి చేసింది. మూడవ ఇంటర్నేషన్‌ను రద్దు చేసిన తర్వాత కామ్రేడ్ మావో మరణానంతరం ప్రపంచంలో ఎక్కడా ఒక విప్లవ కేంద్రం లేని పరిస్థితులలో కొన్ని కార్మికవర్గ పార్టీలు చేపట్టిన కృషితో ఏర్పడిన రిమ్ (రివల్యూషనరీ ఇంటర్నేషనలిస్టు మూవ్‌మెంట్)తో మన పార్టీ విడిగా సంబంధాలు కొనసాగిస్తానే దక్షిణాసియాలోని మావోయిస్టు విప్లవ పార్టీలతో, గ్రూపులతో సౌహార్ద సంబంధాలను ఏర్పర్చుకొంది. 1996లో ఢిల్లీలో జాతుల సమస్యపై జరిగిన సెమినార్‌లో ఎం.సి.సి., పీపుల్స్‌వార్, పార్టీ యూనిటీ పార్టీలు చొరవతో పాల్గొని, జాతుల సమస్య పట్ల తమ వైఖరులను ప్రవేశపెట్టాయి. సామ్రాజ్యవాదానికి, భారత విస్తరణవాదానికి వ్యతిరేకంగా, ఉద్యమాలపై రాజ్యహింసకు వ్యతిరేకంగా సి.కంపోసా నిర్మాణంలో ఆ పార్టీలు చురుగ్గా పాల్గొన్నాయి. ఈ కృషిలో కామ్రేడ్ కోటేశ్వర్లు ప్రధాన పాత్ర పోషించాడు.

అలాగే దేశంలోని అనేక పోరాట సంస్థలతో కామ్రేడ్ కోటేశ్వర్లు స్నేహ సంబంధాలు ఏర్పర్చుకున్నాడు. అసోం, నాగాలాండ్, మణిపూర్ మొదలైన రాష్ట్రాలలో విడిపోయే హక్కుతో సహా స్వయం నిర్ణయాధికారం కోసం పోరాడుతున్న జాతి విముక్తి పోరాట సంస్థలతో విప్లవకర సంబంధాలను నెరపుతూ భారత దోపిడీ పాలకవర్గాల విస్తరణవాదానికి వ్యతిరేకంగా సమైక్య పోరాట అవగాహనను పెంపొందింపజేయడంలో ప్రశంసనీయమైన పాత్రను పోషించాడు. కాశ్మీర్ ప్రజా పోరాట సంస్థలతో ఐక్యసంఘటన నిర్మాణానికి తీవ్రంగా కృషి చేశాడు. దశాబ్దాలుగా రివిజనిజాన్ని నరనరాన జీర్ణించుకున్న సోకాల్డ్ కమ్యూనిస్టుల పట్ల నమ్మకం కోల్పోయిన జాతి విముక్తి పోరాట సంస్థలతో మన పార్టీ విధానాల ఆధారంగా సత్సంబంధాలు ఏర్పాటు చేసుకొని వారితో ఉమ్మడి పోరాట అవగాహనా ఒప్పందాలను కుదుర్చుకోవటంలో ఆయన నిర్వహించిన పాత్ర విశిష్టమైనది.

## చారిత్రాత్మక లాల్‌గఢ్ ప్రజా తిరుగుబాటు నిర్మాణంలో

సామ్రాజ్యవాద ప్రపంచీకరణ ఆర్థిక విధానాల ఫలితంగా దేశంలోకి వెల్లువెత్తిన విదేశీ పెట్టుబడుల ప్రవాహంతో వందలాది ప్రత్యేక ఆర్థిక జోన్లు (సెజ్) ఉనికిలోకి వచ్చాయి. ఇవి

ఎత్తుగడల ఎదురుదాడి క్యాంపెయిన్లకు, విస్తృత రాజకీయ ప్రజా ఆందోళనలకు, ప్రజా ప్రతిఘటనా ఉద్యమాలకు పిలుపు నిచ్చింది. శత్రువు అమలు చేస్తున్న కుట్రపూరిత ఎల్ఐసి పాలసీని బహిర్గతం చేస్తూ దానిని ప్రజాపునాదిపై ఆధారపడి మావోయిస్టు ప్రజాయుద్ధం ద్వారా ఓడించాలనే స్పష్టత కల్పించింది. ఉమ్మడి శత్రువుకు వ్యతిరేకంగా జాతుల ఉద్యమాలతో ఐక్యతా కృషి సాగించాలని నిర్ణయించింది. అంతర్జాతీయంగా ఉన్న విప్లవ పార్టీలు, శక్తుల పట్ల సైద్ధాంతికంగా సరైన అవగాహనకు వచ్చేందుకు వారితో సమైక్య కృషికి కార్మికవర్గ అంతర్జాతీయతతో గైడెన్స్ రూపొందించింది. ఈ కాంగ్రెస్ సన్నాహాలలో, దాని నిర్వహణలో, చర్చలలో కామ్రేడ్ కోటేశ్వర్లు చురుకైన పాత్ర పోషించాడు. ఈ కాంగ్రెస్‌లో సి.సి.ఎం.గా, సి.సి.లో పి.బి.ఎం.గా ఎన్నికై, ఈస్ట్ రీజినల్ బ్యూరో (ఈ.ఆర్.బి.) సభ్యునిగా ఉంటూ బెంగాల్ ఇన్‌ఛార్జ్‌గా ఆయన బాధ్యతలు నిర్వహించాడు.

## కేంద్ర నాయకుడిగా విప్లవకారుల ఐక్యతకై సాగిన కృషిలో

నక్సల్బరీ ఉద్యమం తాత్కాలికంగా వెనుకపట్టు పట్టిన తర్వాత తిరిగి వివిధ పీడిత వర్గాలు, సెక్షన్లలో, వ్యూహాత్మక ప్రాంతాలలో బలమైన విప్లవోద్యమ నిర్మాణానికి కృషి చేసే క్రమంలో దేశంలోని నిజమైన విప్లవకారుల సమైక్యతకు కృషి తీవ్రతరమైంది. 1990లలో ఈ కృషి ఫలితాల నివ్వసాగింది. కామ్రేడ్ కోటేశ్వర్లు కూడా మునుపటి పీపుల్స్‌వార్ కేంద్రకమిటీ సభ్యునిగా వ్యూహం-ఎత్తుగడలు, 1980 ఎస్‌సిఆర్, పాలసీ డాక్యుమెంట్ల ప్రాతిపదికపై దేశంలోని సోదర విప్లవకారులతో, సంస్థలతో ఐక్యత కోసం కృషి చేశాడు. ప్రత్యేకించి మునుపటి సీపీఐ (ఎం-ఎల్) (పీపుల్స్‌వార్), సీపీఐ (ఎం-ఎల్) పార్టీ యూనిటీల మధ్య 1998లో జరిగిన విలీనంలో ఆయన ముఖ్య పాత్ర పోషించాడు. మునుపటి పీపుల్స్‌వార్ పార్టీ 2001 కాంగ్రెస్ సైద్ధాంతిక, రాజకీయ, సైనిక, నిర్మాణ, ఎత్తుగడలపర విషయాలలో చేసిన మదింపు, అది కొనసాగించిన ఆచరణ వల్ల ఎం.ఎల్. స్రవంతి నుండి, అదే విధంగా, ఈ విషయాలలో ఎం.సి.సి.ఐ. అప్పటికి సాధించిన ఫలితాల వల్ల ఎం.సి.సి.ఐ. స్రవంతి నుండి రెండు పార్టీల ఐక్యతకు కావలసిన ప్రాతిపదిక ఏర్పడింది. భారతదేశంలోని ఈ రెండు ప్రముఖ విప్లవ ప్రవాహాల మధ్య 2004 సెప్టెంబర్ 21న జరిగిన చారిత్రాత్మక విలీనంలో, అవి రెండూ సమైక్యమై ఒక మహా ప్రవాహంగా రూపుదిద్దుకోవడంలో కామ్రేడ్ కోటేశ్వర్లు పోషించిన పాత్ర విలువైనది. ఆ రెండు పార్టీల మధ్య అనేక దఫాలుగా జరిగిన ద్వైపాక్షిక సమావేశాల్లో కామ్రేడ్ కోటేశ్వర్లు సిపిఐ (ఎం-ఎల్) (పీపుల్స్‌వార్) ప్రతినిధివర్గంలో సభ్యుడిగా పాల్గొన్నాడు. ఆ సందర్భంగా డాక్యుమెంట్స్ ఇచ్చిపుచ్చుకోవడం, అధ్యయనం, సంయమనంతో చర్చలు నిర్వహించడం, రెండు పార్టీల ఆచరణలోని పాజిటివ్ అంశాలను సంశ్లేషించి దాన్ని నూతన సమైక్య పార్టీ డాక్యుమెంట్లలో



తిప్పింది. పార్టీపై అది గొప్ప ప్రభావాన్ని కలిగించింది. ఎమర్జెన్సీ ఫాసిస్టు పాలన మూలంగా వెల్లువెత్తిన ప్రజా నిరసన, పాలకవర్గాలలో తీవ్రంగా కొనసాగిన వైరుధ్యాల ఫలితంగా ఎమర్జెన్సీని ఎత్తివేయడంతో బహిరంగ కార్యకలాపాలకు అనుకూల పరిస్థితులు ఏర్పడినాయి.

1977 ప్రారంభంలో నాగపూర్‌లో పార్టీ తెలంగాణ రీజినల్ కాన్ఫరెన్స్ జరిగింది. ఆ కాన్ఫరెన్స్ (1974-75లలో సిఓసి రూపొందించిన) 'విప్లవానికి బాట' డాక్యుమెంట్‌ను ఆమోదించింది. దీనికి కామ్రేడ్ కోటేశ్వర్లు ప్రతినిధిగా హాజరయ్యాడు. అనంతరం నిర్దిష్ట పరిస్థితికి అనుగుణంగా ఏపిఎస్‌సి 'ఆగస్టు తీర్మానాన్ని' విడుదల చేసింది. దీని వెలుగులో ప్రజాపంథాపై ఆధారపడి నూతన ఎత్తుగడలతో విప్లవోద్యమాన్ని అభివృద్ధి చేయడానికి పథకం రూపొందింది.

ఈ పథకాన్ని దృఢంగా అమలు చేస్తూ కొనసాగించిన సాయుధ వ్యవసాయ విప్లవ కృషి ఫలితంగా ఆంధ్రప్రదేశ్‌లోని కరీంనగర్, ఆదిలాబాద్, చిత్తూరు, అనంతపూర్, విశాఖ తదితర పోరాటాల ద్వారా, అదే సందర్భంగా మునుపటి ఎం.సి.సి., పార్టీ యూనిటీ స్రవంతుల కృషి ఫలితంగా బీహార్‌లోని గయ, ఔరంగాబాద్, హజారీబాగ్, గిరిడి, పలాము, జహనాబాద్ పోరాటాల ద్వారా దేశంలో మరో నూతన విప్లవ వెల్లువ ఆరంభమైంది. కరీంనగర్ జిల్లా లీడింగ్ కామ్రేడ్స్‌లో ఒకరిగా కామ్రేడ్ కోటేశ్వర్లు విప్లవ కార్యకలాపాలను విస్తరింపజేయడంలో ప్రముఖ పాత్ర నిర్వహించాడు.

## కరీంనగర్, ఆదిలాబాద్ రైతాంగ విప్లవ పోరాటాల నూతన వెల్లువ

1978లో రాడికల్ విద్యార్థి సంఘం రెండవ మహాసభ, 1979లో రాడికల్ యువజన సంఘం ఏర్పాటు, 1981లో రాష్ట్ర రైతు-కూలీ సంఘం నిర్మాణం జరిగాయి. వీటిలో కామ్రేడ్ కోటేశ్వర్లు క్రియాశీల పాత్ర పోషించాడు. రాష్ట్రంలో పెంపొందిన విప్లవ విద్యార్థి సంఘ కార్యకలాపాలు యువజన సంఘ నిర్మాణానికి దారితీశాయి. విద్యార్థి-యువజనులు 1978 నుంచి 'గ్రామాలకు తరలండి' క్యాంపెయిన్లను చేపట్టి గ్రామీణ ప్రాంతంలో సాయుధ వ్యవసాయ విప్లవోద్యమ కార్యకలాపాలకు ఊపునిచ్చారు. ఈ క్రమంలోనే పౌరహక్కుల ఉద్యమం బలపడింది. ఈ ఉద్యమ ఫలితంగా ఎమర్జెన్సీలో జరిగిన గిరాయిపల్లి బూటకపు ఎన్‌కౌంటర్ సహా ఇలాంటి ఘటనలన్నింటి విచారణకై ప్రభుత్వం భార్గవ కమీషన్‌ను ఏర్పర్చాల్సి రాగా, హైకోర్టు మాజీ న్యాయమూర్తి తార్కుండే అధ్యక్షతన మరో కమిటీని పియుసిఎల్ ఏర్పర్చింది. బూటకపు ఎన్‌కౌంటర్లపై సాక్ష్యాధారాలను సమకూర్చడానికి ఆనాటి విద్యార్థి నాయకులు కృషి చేశారు. దొరికిన లీగల్ అవకాశాలను ఉపయోగించుకొని పార్టీ అన్ని రంగాలలో విప్లవ కార్యకలాపాలను

తీవ్రతరం చేసింది. రైతాంగ ఉద్యమానికి కరీంనగర్, ఆదిలాబాద్ జిల్లాలు కేంద్రంగా మారాయి. ఈ ఉద్యమాలే కామ్రేడ్ కోటేశ్వర్లు ఒక నాయకుడిగా ఎదిగేందుకు పునాది వేశాయి.

తెలంగాణలో అత్యంత వెనుకబడి తీవ్రమైన ఫ్యూడల్ అణచివేతకు పేరుబోయిన జిల్లాల్లో కరీంనగర్ ఒకటి. 1977లో కరీంనగర్ జిల్లాలోని జగిత్యాల, కోరుట్ల, మెట్‌పల్లి, సిరిసిల్లా మొదలైన ప్రాంతాల్లో పెంపొందిన విప్లవోద్యమ ఫలితంగా రైతాంగం ఉప్పెన వలె లేచారు. తరతరాల భూస్వామ్య దోపిడీ అణచివేతలను ప్రశ్నించారు. దొరల రాజ్యం చెల్లదంటూ గ్రామాల్లో రైతుకూలీలు సమైక్యంగా 'సంఘం పాలన' ప్రారంభించారు. 1978 సెప్టెంబర్ 9 నాడు జగిత్యాలలో వేలాది రైతాంగంతో భారీ బహిరంగ సభ జరిగింది. అది 'జగిత్యాల జైత్రయాత్ర'గా విప్లవోద్యమ చరిత్రలో నిలిచిపోయింది. వందలాది గ్రామాల్లో లొంగిరాని భూస్వాముల మదమణిచి 'అగ్గి-నీళ్లు బంద్' (సాంఘిక బహిష్కరణ) పెట్టింది. అది ఆ రోజుల్లో తరతరాల భూస్వామ్యాన్ని గడగడ వణికించిన ప్రజా పోరాట రూపం. భూస్వామ్యం తమ పాలనలో పీడిత రైతాంగం నుంచి గోళ్లూడగొట్టి వసూలు చేసిన అక్రమ సంపదనంతా సంఘాలు లెక్కగట్టి తిరిగి ప్రజలకు చెల్లించాలని షరతులు విధించాయి. భూస్వాములు కబ్జా చేసిన రైతాంగం భూములు తిరిగి సొంతదారులకు ఇచ్చివేయాలనీ, గ్రామ ఉమ్మడి భూములను సంఘాలు గుర్తించి అవి భూమిలేని పేద రైతులకు పంచాలని తీర్పులు చెప్పాయి. విప్లవ రైతాంగ వెల్లువతో జంకిన భూస్వామ్య వర్గం ప్రభుత్వంపై ఒత్తిడి పెంచి జగిత్యాల, సిరిసిల్ల ప్రాంతాలను కల్లోలిత ప్రాంతాలుగా ప్రకటింపజేశాయి. గ్రామీణ విప్లవ రైతాంగంపై రాజ్యం విరుచుకపడింది. భూస్వామ్యం రక్షణకై పోలీసు బలగాలు గ్రామాల్లో క్యాంపులు పెట్టాయి. ఒక వైపు పోలీసులు రైతాంగాన్ని పెద్దయెత్తున అరెస్టులు చేసి జైళ్లకు పంపడం తీవ్రమైంది. మరోవైపు భూస్వాముల గూండాలు లక్ష్మీరాజం, పోశెట్టి మొదలైన రైతాంగ కార్యకర్తల హత్యలకు పూనుకున్నారు. దీంతో భూస్వామ్య వ్యతిరేక పోరాటాన్ని రాజ్య వ్యతిరేక పోరాటంగా మలచాల్సిన ఉన్నత కర్తవ్యం పార్టీ ముందుకు వచ్చింది.

కరీంనగర్-ఆదిలాబాద్ జిల్లాల్లో వెల్లువెత్తిన రైతాంగ ఉద్యమాల ఫలితంగా పార్టీ పటిష్టమవసాగింది. 1977 ఆగస్టులో ఎస్‌సిఆర్ వెలుగులో ఏపిఎస్‌సి నూతన ఎత్తుగడలు రూపొందించిన తర్వాత 1978లో తొలిసారి ఏర్పడిన కరీంనగర్-ఆదిలాబాద్ జిల్లాల పార్టీ సంయుక్త జిల్లా కమిటీకి కామ్రేడ్ కోటన్న కార్యదర్శిగా ఎన్నికయ్యాడు. 1979 ప్రారంభంలో జరిగిన పార్టీ జిల్లా మహాసభలో రెండు జిల్లాలకు వేర్వేరు జిల్లా పార్టీ కమిటీలు ఎన్నికయ్యాయి.



పథకం ప్రకారం చేపట్టడానికి నిర్దిష్ట కర్తవ్యాలు రూపొందించడం, పార్టీ నాయకత్వాన్నీ, శ్రేణులనూ ఆ వైపుగా డ్రైవ్ చేయడం మొదలైన వాటిలో కామ్రేడ్ కోటేశ్వర్లు కృషి పేర్కొనదగినది.

ఢిల్లీలో విద్యార్థి, మేధావి, కార్మిక రంగాలలో ఉద్యమాలను అభివృద్ధి చేయడానికి కామ్రేడ్ కిషన్‌జీ తీవ్రంగా కృషి చేశాడు. దేశంలో పాలకవర్గాలు తలకెత్తుకున్న నూతన ఆర్థిక విధానాల మూలంగా దేశవ్యాప్తంగా రైతాంగ సమస్యలు తీవ్రమై వ్యవసాయ రంగంలో సంక్షోభం తలెత్తిన పరిస్థితులలో రైతాంగ ఐక్య కార్యాచరణ వేదికను నిర్మించడంలో చొరవ చేశాడు. కింది నుంచి పార్టీ నిర్మాణాలను సంఘటితపరుస్తూ జిల్లా కమిటీల నిర్మాణానికి కృషి చేశాడు. హర్యానాలో గ్రామీణ ప్రాంతంలో కరుడుగట్టిన భూస్వామ్యానికి వ్యతిరేకంగా దళితులను వర్గ పోరాటాలలో సంఘటితం చేయడానికి అక్కడ పార్టీ నాయకత్వాన్ని డ్రైవ్ చేశాడు. హర్యానాలో విద్యార్థి, మహిళా, సాంస్కృతిక ఉద్యమాలను అభివృద్ధి చేసేందుకు కృషి చేశాడు. పంజాబ్‌లో విద్యార్థి, యువజన రంగాలలో, గ్రామీణ ప్రాంతంలో పార్టీ ప్రచారాన్ని, ఉద్యమాన్ని సంఘటితం చేసేందుకు గైడెన్స్ అందించాడు. వివిధ రాష్ట్రాల్లో చెల్లాచెదురుగా ఉన్న పార్టీ శక్తుల్ని పార్టీ నిర్మాణాలలో సంఘటితం చేసేందుకు కృషి జరిపాడు.

## 2007 చారిత్రాత్మక పార్టీ ఐక్యతా కాంగ్రెస్-9వ కాంగ్రెస్

దేశంలో గుర్తించతగిన ప్రాంతాలలో విప్లవోద్యమ నిర్మాణానికి కృషి చేస్తూ గణనీయమైన ప్రజా పునాదిని కలిగి ఉన్న రెండు పార్టీలు ఒక క్రమంలో ఒకే పార్టీ - భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు)గా ఆవిర్భవించడం దేశ నూతన ప్రజాతంత్ర విప్లవోద్యమ గతినే మార్చివేసింది. సిపిఐ (మావోయిస్టు) తన ఐక్యతా కాంగ్రెస్-9వ కాంగ్రెస్‌ను 2007 జనవరిలో అత్యంత ఉత్సాహపూరిత వాతావరణంలో పూర్తి చేసుకుంది.

ఈ కాంగ్రెస్ పార్టీ బేసిక్ డాక్యుమెంట్లను, పాలసీలను, పిఓఆర్‌ను నాలుగు దశాబ్దాల విప్లవోద్యమ అపార అనుభవాన్ని మదించి సుసంపన్నం చేసింది. పార్టీ, ప్రజాసైన్యం, ఐక్యసంఘటనల పట్ల పార్టీ అవగాహనను మరింత మెరుగుపరిచింది. కేంద్ర, ప్రధాన, తక్షణ కర్తవ్యం పట్ల స్పష్టతను కల్పిస్తూ విముక్తి ప్రాంతాల నిర్మాణానికై గెరిల్లా యుద్ధాన్ని మొబైల్ యుద్ధంగా, పిఎల్‌జిఏను పిఎల్‌ఏగా అభివృద్ధి చేయాలని పిలుపు నిచ్చింది. ప్రజల ప్రత్యామ్నాయ రాజ్యాధికారాన్ని అభివృద్ధి చేసేందుకు గెరిల్లాజోన్ ప్రాంతాలలో గెరిల్లాబేసుల నిర్మాణ ప్రక్రియను వేగవంతం చేసేందుకు విధ్వంసం-నిర్మాణంపై మరింత స్పష్టతను కల్పించింది. పార్టీని బోల్షివీకరించేందుకై కార్మికవర్గేతర ధోరణులకు వ్యతిరేకంగా దిద్దుబాటు క్యాంపెయిన్‌కు పథకం రూపొందించింది. దేశవ్యాప్తంగా శత్రువు చేపట్టిన అణచివేత-నిర్మూలనా దాడిని ఓడించేందుకై

## 2001 మునుపటి పీపుల్స్‌వార్ పార్టీ 9వ కాంగ్రెస్

మునుపటి సిపిఐ (ఎం-ఎల్) (పిడబ్ల్యు), సిపిఐ (ఎం-ఎల్) (పియు)లు ఐక్యమైన తర్వాత నూతనంగా ఏర్పడిన సిపిఐ (ఎం-ఎల్) (పిడబ్ల్యు) తన 9వ కాంగ్రెస్‌ను 2001 మార్చ్‌లో జయప్రదంగా ముగించుకుంది. సిపిఐ (ఎం-ఎల్) విప్లవ ప్రవాహంలోని వివిధ గ్రూపులను, వ్యక్తులను, శక్తుల్ని ఐక్యం చేసి, ఈ స్రవంతి నాయకత్వం కింద కొనసాగిన భారత విప్లవోద్యమాన్ని మదింపు వేసి, నేర్చుకున్న పాఠాలతో పార్టీ బేసిక్ డాక్యుమెంట్లను సుసంపన్నం చేయడం, వాటిలో భాగంగా వివిధ పార్టీ పాలసీలను, తగిన ఎత్తుగడలను సంపద్వంతం చేయడం వివిధ ఉద్యమాల నిర్దిష్ట పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని ఎత్తుగడలు రూపొందించడం, విముక్తి ప్రాంతాల స్థాపన లక్ష్యంతో నిర్దిష్ట పరిస్థితిని దృష్టిలో పెట్టుకొని ప్రజా గెరిల్లా సైన్యాన్ని సంఘటితం చేయడం, గెరిల్లా యుద్ధ ఎత్తుగడలు రూపొందించడం, ఉద్యమాభివృద్ధి క్రమంలో ఎదిగి వచ్చిన టీములతో కేంద్ర, రాష్ట్రకమిటీలను ఎన్నుకోవడం, దేశంలో మరొక ప్రధాన మావోయిస్టు విప్లవ ప్రవాహంగా ఉన్న ఎం.సి.సి.తో కొనసాగుతున్న ఘర్షణల్ని నివారించుకొని ఐక్యత సాధించడానికి సైద్ధాంతిక, రాజకీయ ప్రాతిపదిక కల్పించడం, వర్గపోరాటాన్ని పెంపొందించడం, పార్టీని విస్తరింపజేయడం, దేశంలోని పీడిత జాతుల-వివిధ ప్రజాస్వామిక ఉద్యమాలతో సమైక్యత సాధించడం, వివిధ దేశాల్లోని మావోయిస్టు పార్టీలతో సంబంధాలు బలపేతం చేసుకుంటూ అంతర్జాతీయ మావోయిస్టు ఉద్యమంలో తగిన పాత్ర నిర్వహించడం మొదలైన సాఫల్యాలతో ఆ కాంగ్రెస్ విజయవంతంగా జరిగింది. వీటన్నింటిలోనూ కామ్రేడ్ కిషన్‌జీ కేంద్రకమిటీ సభ్యునిగా ప్రముఖ భూమిక నిర్వహించాడు. ఆ కాంగ్రెస్‌లో ముందుకు వచ్చిన అతివాద దుస్సాహసికవాద రాజకీయాలను బహిర్గతం చేస్తూ పార్టీ విప్లవ పతాకను సమున్నతంగా నిలుపుతూ ఆయన పార్టీ లైన్‌ను ఎత్తిపట్టాడు. ఆ కాంగ్రెస్‌లో కామ్రేడ్ కిషన్‌జీ కేంద్రకమిటీ సభ్యునిగా, కేంద్రకమిటీలో పోలిట్‌బ్యూరో సభ్యునిగా, నార్త్ రీజినల్ బ్యూరో కార్యదర్శిగా ఎన్నికైనాడు.

### ఉత్తర రీజినల్ బ్యూరో కార్యదర్శిగా

ఉత్తర రీజినల్ బ్యూరో కార్యదర్శిగా కామ్రేడ్ కోటేశ్వర్లు బీహార్-ఝార్ఖండ్ ఉద్యమ అభివృద్ధికి నిర్దిష్టంగా అనేక సూచనలు చేసి దాన్ని పురోగమింపజేసేందుకు కృషి చేశాడు. మునుపటి పీపుల్స్‌వార్ 9వ కాంగ్రెస్ అంచనా ఆధారంగా పార్టీ, సైన్య నిర్మాణం, వ్యూహాత్మక ప్రాంతమైన కోయల్-కైమూర్ గెరిల్లాజోన్‌ను అభివృద్ధి చేయడం, మైదాన ప్రాంతమైన మగధ్‌లో గెరిల్లా యుద్ధాన్ని పెంపొందించడం, గెరిల్లాబేసుల పర్‌స్పెక్టివ్‌ను చేపట్టడం, జనతా ప్రజాస్వామిక అధికార అంగాల నిర్మాణం, భూస్వామ్య వ్యతిరేక, భూస్వామ్య ప్రైవేట్ సేనల వ్యతిరేక పోరాటాలను ఉధృతం చేయడం, దిద్దుబాటు క్యాంపెయిన్, ఎత్తుగడల ఎదురుదాడులను



కరీంనగర్ జిల్లా కార్యదర్శిగా కామ్రేడ్ కోటన్న బాధ్యతలు చేపట్టాడు.

విప్లవోద్యమం అనతికాలంలోనే వివిధ రంగాలకు విస్తరించే క్రమంలో రాష్ట్రస్థాయి నాయకత్వం, వివిధ ఉద్యమాలలో నూతనంగా ముందుకు వచ్చిన జిల్లా స్థాయి నాయకత్వం నూతన అనుభవాలు గడించాయి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉద్యమాన్ని, తమిళనాడులోని ధర్మపురి రైతాంగ ఉద్యమాన్ని పునాదిగా చేసుకొని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రకమిటీ, తమిళనాడు రాష్ట్రకమిటీలు కలిసి 1980 ఏప్రిల్ 22న సి.పి.ఐ. (ఎం-ఎల్) (పీపుల్స్‌వార్)ను ఏర్పరిచాయి. 1980 సెప్టెంబర్‌లో ఆంధ్రప్రదేశ్ పార్టీ 12వ రాష్ట్ర మహాసభ జరిగింది. ఇందులో నక్సల్‌బరీ వెల్లువ-సెట్‌బ్యాక్‌పై ఏపిఎస్‌సి తయారు చేసిన ఎస్‌సిఆర్ డాక్యుమెంట్‌ను, అది చేపట్టిన నూతన ఎత్తుగడల సవ్యాపసవ్యాలను, వాటి ఆచరణను సమీక్షించింది. అనుభవాలను క్రోడీకరించింది. ఈ మహాసభ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉద్యమాన్ని, ప్రత్యేకించి, కరీంనగర్, ఆదిలాబాద్ జిల్లాల్లో పెంపొందిన రైతాంగ విప్లవోద్యమాన్ని నూతన ఎత్తులకు తీసుకెళ్లడానికి అవసరమైన ఎత్తుగడలు చేపట్టింది. వాటిలో ప్రాంతాల వారీగా రాజ్యాధికారాన్ని ఏర్పర్చే దీర్ఘకాల ప్రజాయుద్ధ పంథాను అనుసరించి ప్రజాసైన్య నిర్మాణం, విముక్తి ప్రాంత లక్ష్యంతో దండకారణ్యానికి దళాలను పంపడం, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని విస్తరింపజేయడం, ఉత్తర తెలంగాణను గెరిల్లాజోన్‌గా అభివృద్ధి చేయటంలో భాగంగా ఐదు జిల్లాలకూ విప్లవోద్యమాన్ని విస్తరించడం, నిజమైన విప్లవ శక్తుల ఐక్యత సాధించడానికి ప్రాధాన్యత నివ్వడం అత్యంత ప్రధానమైనవి. 'కరీంనగర్-ఆదిలాబాద్ జిల్లాల రైతాంగ ఉద్యమాలను ఉన్నతస్థాయికి పెంపొందింపజేద్దాం' అనే పేరుతో పార్టీ విడుదల చేసిన డాక్యుమెంట్ (గెరిల్లాజోన్ డాక్యుమెంట్‌గా ప్రాచుర్యం పొందినది) ఈ ఎత్తుగడలను వివరించింది. కామ్రేడ్ కోటేశ్వర్లు ఆ మహాసభలో ప్రతినిధిగా చురుగ్గా పాల్గొన్నాడు. ఆ మహాసభ ఆయనను రాష్ట్రకమిటీలోకి ఎన్నుకుంది. మూడు నెలల తర్వాత జరిగిన రాష్ట్రకమిటీ సమావేశంలో ఆయన రాష్ట్రకమిటీ కార్యదర్శిగా ఎన్నికయ్యి 'ప్రహ్లాద్'గా పార్టీ శ్రేణులలో ప్రాచుర్యం పొందాడు. 1984 అక్టోబర్ వరకూ రాష్ట్ర కార్యదర్శిగానూ, తర్వాత 1986 చివరి వరకూ రాష్ట్ర కమిటీ సభ్యునిగానూ పనిచేశాడు. 1984 చివరిలో ఆయన పార్టీలో పూర్తికాలం పనిచేస్తున్న ఒక కామ్రేడ్‌ను వివాహం చేసుకున్నాడు.

### ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శిగా అలుపెరుగని కృషి

శత్రువు ఎంతటి తీవ్రమైన అణచివేత పద్ధతులను అనుసరించినప్పటికీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రవ్యాప్తంగానూ, దండకారణ్యంలోనూ పార్టీ, విప్లవోద్యమం నిలదొక్కుకుంటూ

బలపడసాగాయి. 1981లో చారిత్రాత్మక సింగరేణి బొగ్గు గని కార్మికుల 56 రోజుల నిరవధిక సమ్మె అపూర్వమైన స్థాయిలో సాగి సింగరేణి కార్మిక సమాఖ్య (సికాస) నిర్మాణానికి పునాదులు వేసింది. ఏఐఆర్ఎస్ఎఫ్, ఏఐఎల్ఆర్సి లాంటి అఖిల భారత విప్లవ విద్యార్థి, విప్లవ సాంస్కృతిక సంస్థలు ఉనికిలోకి వచ్చాయి. మరోవైపు పార్టీలో తలెత్తిన అవకాశవాదానికి వ్యతిరేకంగా సాగిన ఆంతరంగిక పోరాటంలో విచ్ఛిన్నకులను వేరుచేసి సరైన రాజకీయ పంథాను కాపాడడంలో పార్టీ శ్రేణులు దృఢంగా నిలబడ్డాయి. పార్టీ పునఃసంఘటితం కావడంలో ముఖ్యమైన పాత్ర పోషించిన ఆనాటి నాయకుడు కె.ఎస్.ను ప్రత్యేక గెరిల్లా దళం అత్యంత సాహసోపేతంగా శత్రు చెర నుండి విడిపించింది. పార్టీలో తలెత్తిన ఆరు చెడులకు వ్యతిరేకంగా రాష్ట్రకమిటీ దిద్దుబాటు ఉద్యమం చేపట్టింది.

1985 ఆరంభం నుండి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విప్లవోద్యమంపై ఆరంభించిన ఫాసిస్టు అప్రకటిత యుద్ధాన్ని ఓడించటానికి రాష్ట్రకమిటీ ఆత్మరక్షణా యుద్ధ ఎత్తుగడలు రూపొందించింది. రాష్ట్రవ్యాపితంగా శత్రువు కొనసాగించిన తీవ్ర దమనకాండను ఎదుర్కొంటూనే సామ్రాజ్యవాద వ్యతిరేక, రాజ్యవ్యతిరేక ప్రజా ఆందోళనలు ముందుకు వచ్చాయి. ప్రజలలో ప్రజాసంఘాల కృషి, ఉద్యమాలలో ఐక్యసంఘటనా కృషి పెంపొందాయి. ఏపిఎస్సి అజిటేషన్ అండ్ ప్రాపగాండ కమిటీ (ఏపిపిసి) నేతృత్వంలో పార్టీ, ప్రజా సంఘాల పత్రికలు, ప్రచురణలు, ప్రచారం పెద్దయెత్తున సాగాయి. విద్యార్థి–మేధావి, కార్మిక రంగాలలో పార్టీ సరైన ఎత్తుగడలను రూపొందించి సృజనాత్మకంగా కృషి చేసింది. శత్రు దమనకాండకు వ్యతిరేకంగా ప్రజా ప్రతిఘటనా చర్యలు రాష్ట్రవ్యాప్తంగా పెద్దయెత్తున సాగాయి. శత్రుదాడిని ఓడించి పార్టీని, ఉద్యమాన్ని కాపాడుకోవడం ద్వారా విప్లవోద్యమం మరో ముందడుగు వేసింది. ఆంధ్రప్రదేశ్ నుండి, ప్రత్యేకంగా ఉత్తర తెలంగాణ నుండి దండకారణ్యానికి పార్టీ కేడర్లను ప్రణాళికాబద్ధంగా పంపింది. నిర్బంధం మధ్యలోనే మునుపటి పీపుల్స్‌వార్ పార్టీ, దాని నాయకత్వంలో అభివృద్ధి చెందుతున్న ఉద్యమం దేశంలో నిజమైన విప్లవశక్తులపై, విప్లవ ప్రజానీకంపై బలమైన ప్రభావాన్ని కలిగించింది. వీటన్నింటిలోనూ ఏపిఎస్సి కార్యదర్శిగా కామ్రేడ్ ప్రహ్లాద్ పాత్ర ప్రముఖమైనది.

## దండకారణ్య ప్రజాయుద్ధ సేనానిగా భూమిక

1985 ఆరంభానికల్లా విశాల దండకారణ్యంలో – పశ్చిమాన ఆదిలాబాద్ నుండి మొదలుకొని మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్, ఒడిషా సరిహద్దుల గుండా తూర్పున గల విశాఖ ఏజెన్సీ వరకు గల విశాల అటవీ–ఆదివాసీ ప్రాంతంలో విప్లవోద్యమం, పార్టీ, ప్రజా గెరిల్లా శక్తులు,



ప్రాంత లక్ష్యంలో భాగంగా గెరిల్లాజోన్‌గా అభివృద్ధి చేయడంలోనూ ప్రముఖ పాత్ర పోషించాడు. విప్లవోద్యమానికి బెంగాల్ మేధావుల, ప్రజాస్వామికవాదుల మద్దతు కూడగట్టాడు. వీటన్నింటి ఫలితంగానే సింగూర్, నందిగ్రామ్ ఉద్యమాలు ముందుకు రాగా, ఆ తర్వాత చారిత్రాత్మక లాల్‌గఢ్ తిరుగుబాటు నక్సల్బరీ వారసత్వంలో విప్లవ ప్రజా పోరాట కెరటంగా ఎగిసి వచ్చింది.

## 1995 మునుపటి పీపుల్స్‌వార్ పార్టీ ఆలిండియా స్పెషల్ కాన్ఫరెన్స్ (AISC)

1995లో మునుపటి పీపుల్స్‌వార్ పార్టీ ఆలిండియా స్పెషల్ కాన్ఫరెన్స్ జరుపుకుంది. 1970 మేలో జరిగిన సి.పి.ఐ. (ఎం–ఎల్) ఎనిమిదో కాంగ్రెస్ తర్వాత ఇంత విస్తృతంగా ఉన్నతంగా పార్టీ మహాసభ జరగడం ఇదే తొలిసారి. విప్లవ పథంలో 1980–95 మధ్య కార్యాచరణను పార్టీ లోతుగా సమీక్షించి పురోగమించడానికి ఆ మహాసభ దారులు వేసింది. ఆ మహాసభ సన్నాహాలలో, ముసాయిదా డాక్యుమెంట్ల రూపకల్పనలో, ఇతర ముఖ్యమైన పిలుపుల సమీక్షను చేపట్టి వాటికి తుదిరూపం ఇవ్వడంలో స్టీరింగ్ కమిటీలో ఒకడిగా కామ్రేడ్ కోటేశ్వర్లు క్రియాశీలంగా, సృజనాత్మకంగా తన వంతు సైద్ధాంతిక కృషి సలిపాడు. ఆ మహాసభ పార్టీ మౌలిక డాక్యుమెంట్లను సుసంపన్నం చేసింది. అభివృద్ధి చెందిన ఆంధ్రప్రదేశ్, దండకారణ్య ఉద్యమాలను, ప్రాథమిక స్థాయిలో ఉన్న తమిళనాడు, కర్నాటక, మహారాష్ట్ర, పశ్చిమ బెంగాల్, ఢిల్లీ, హర్యానా రాష్ట్రాల ఉద్యమాలను సమీక్షించి తగిన గుణపాఠాలు తీసుకుంది. ఉత్తర తెలంగాణ, దండకారణ్యాలలో విముక్తి ప్రాంతాలు స్థాపించే లక్ష్యంతో పనిచేయాలని నిర్ణయించి అందుకు అవసరమైన కర్తవ్యాలు రూపొందించింది. వీటన్నింటిలోనూ కామ్రేడ్ కోటేశ్వర్లు ముఖ్యమైన భూమికను పోషించాడు. ఆ మహాసభ కామ్రేడ్ కోటేశ్వర్లును కేంద్రకమిటీలోకి ఏకగ్రీవంగా ఎన్నుకుంది.

ఆ మహాసభ అనంతరం కేంద్రకమిటీ నాయకత్వంలో ఆలిండియా పర్‌స్పెక్టివ్‌తో ఐక్యసంఘటనా కృషి ఒకడుగు ముందుకు వేసింది. వివిధ దేశాలలోని మావోయిస్టు పార్టీలతో సంబంధాలు పెరిగాయి. ఉత్తర తెలంగాణ, ఉత్తరాంధ్ర–ఒడిషా సరిహద్దు, దండకారణ్య ప్రాంతాలలో వ్యవసాయ విప్లవ గెరిల్లా యుద్ధాన్ని అభివృద్ధి చేయటానికి ప్రణాళికాబద్ధంగా కృషి సాగింది. ఆంధ్రప్రదేశ్‌లోని దక్షిణ తెలంగాణ, దక్షిణ కోస్తా–రాయలసీమ, ఉత్తర కోస్తా–ఒడిషా సరిహద్దు (ఈస్ట్) రీజియన్లలో విప్లవోద్యమాభివృద్ధికి నిర్దిష్ట పర్‌స్పెక్టివ్‌లు రూపొందించబడ్డాయి. పార్టీ కన్సాలిడేషన్‌కు – పార్టీ నాయకత్వ శక్తుల మరియు సైనిక నాయకత్వ శక్తుల–సభ్యుల రాజకీయ, సైనిక శిక్షణకు ప్రణాళికాబద్ధంగా కృషి జరిగింది. పత్రికలు, ప్రచార రంగానికి తగిన ప్రాధాన్యతనివ్వడంతో ఈ రంగంలో కృషి సాపేక్షికంగా మెరుగ్గా సాగింది. వీటన్నిటిలోనూ కామ్రేడ్ కోటేశ్వర్లు ప్రముఖ పాత్ర పోషించాడు.

## బెంగాల్ ఉద్యమ పునర్నిర్మాణంలో

నక్సల్బరీ సెట్‌బ్యాక్ తర్వాత ఉద్యమ పునర్నిర్మాణానికి ఎం.ఎల్. స్రవంతిలోని వివిధ గ్రూపులు ఎన్ని ప్రయత్నాలు చేసినా వాటి తప్పుడు ఎత్తుగడల పంథాల వల్ల, అవి అతివాద, మితవాదాల్లో కూరుకొనిపోయి ఉండడం వల్ల గణనీయమైన ఫలితాలేవీ సాధించలేకపోయాయి. ఇటువంటి పరిస్థితుల్లో బెంగాల్లో దశాబ్దాలుగా పాతుకొనిపోయిన సి.పి.ఎం. నయా రివిజనిజానికి, దాని సోషల్ ఫాసిజానికి వ్యతిరేకంగా కామ్రేడ్ కోటేశ్వర్లు సునిశితంగా, దృఢంగా సైద్ధాంతిక పోరాటం నిర్వహించాడు. విప్లవ శిబిరానికి చెందిన పాత మిత్రులను పరిచయం చేసుకున్నాడు. మితవాద అవకాశవాదులకు వ్యతిరేకంగా నిశితంగా రాజకీయ చర్చలు నిర్వహిస్తూ, వితండవాదాలకు, ఎడతెగని చర్చలకు మారుపేరుగా నిలిచి విప్లవానికి హాని చేస్తున్న వారి అసలు స్వరూపాన్ని ఎండగట్టాడు. పార్టీ పంథాను, అనుభవాలను బెంగాల్ నిర్దిష్ట పరిస్థితులకు సృజనాత్మకంగా అన్వయించడానికి అహర్నిశలు కృషి చేశాడు. ఒక వైపు సోషల్ ఫాసిస్టుల సిద్ధాంత, భౌతిక దాడులు, మరో వైపు రియాక్షనరీ శక్తుల దాడులు, అలాగే విప్లవ పార్టీల ముసుగులో దశాబ్దాలుగా పేరుకుపోయిన మితవాద రాజకీయాలను ఎదుర్కొంటూ పార్టీని పటిష్టం చేశాడు.

ఏండ్ల తరబడి నయా రివిజనిస్టుల దాష్టీకాలకు నిలయంగా మారిన పశ్చిమ బెంగాల్‌లో ప్రజలు అనుభవిస్తుండిన దారుణాలు వర్ణనాతీతం. సోషల్ ఫాసిస్టుల రాజ్యంలో కలకత్తా మహా నగరంలోని విశ్వవిద్యాలయాల నుంచి రాష్ట్రంలోని మారుమూల పల్లెల వరకు ఎక్కడా సిపిఎం ఆదేశాలకు అడ్డు ఉండేది గాదు. కానీ దేశంలో మరెక్కడా లేని విధంగా పశ్చిమ బెంగాల్‌లో భూసంస్కరణలు అమలైనట్టూ, రైతాంగం సుఖమయ జీవితాలను గడుపుతున్నట్టూ అట్టహాసంగా వారు చేసిన ప్రచారానికి విప్లవ కార్యక్రమాలు బ్రేకులు వేశాయి. పశ్చిమ బెంగాల్‌లోని అనేక ప్రాంతాలలో తిరిగి విప్లవ కార్యకలాపాలు మొదలవడంతో విశాల పీడిత ప్రజలలో ఉత్సాహం వ్యక్తమైంది.

కామ్రేడ్ కోటేశ్వర్లు పశ్చిమ బెంగాల్‌లో పార్టీ పునర్నిర్మాణానికి, పార్టీలోకి నిజమైన విప్లవ శక్తులను ఐక్యం చేయడానికి, పార్టీని బలోపేతం చేయడానికి తీవ్రంగా కృషి చేశాడు. కలకత్తా విద్యార్థి, యువజన, కార్మికోద్యమాల నిర్మాణానికి పూనుకొని నగరాన్ని ఒక విప్లవ కేంద్రంగా మలిచేందుకు ప్రయత్నించాడు. కలకత్తా మహా నగరంలో వివిధ సెక్షన్లలోకి వెళ్లి అనేక ప్రజా సమస్యలను చేపట్టి మిలిటెంట్ పోరాటాలు నిర్వహించేలా అక్కడి పార్టీ నాయకత్వాన్ని డ్రైవ్ చేశాడు. బెంగాల్-ఝార్ఖండ్-ఒడిషా (బిజెఓ) సరిహద్దు రీజియన్ పర్‌స్పెక్టివ్ రూపొందించడంలోనూ, ఆ ప్రాంతంలో గెరిల్లా యుద్ధాన్ని పెంపొందింపజేస్తూ దానిని విముక్తి



వర్గపోరాటం విస్తరించి అభివృద్ధి చెందటం ద్వారా ఈ ఉద్యమానికి తనదైన ప్రత్యేక నాయకత్వ నిర్మాణాన్ని ఏర్పరచుకొనే పరిస్థితి ముందుకు వచ్చింది. అయితే ఆ సమయంలోనే శత్రువు ఆరంభించిన అప్రకటిత యుద్ధాన్ని ఎదుర్కొంటూనే, పార్టీలో ఆంతరంగికంగా ముందుకు వచ్చిన రెండు పంథాల మధ్య పోరాటాన్ని సరైన దిశలో కొనసాగిస్తూనే సకాలంలో దండకారణ్య ఉద్యమాన్ని సమీక్షించుకొని ప్రత్యేక నాయకత్వాన్ని ఏర్పరచుకొని ఉన్నత లక్ష్యంతో కర్తవ్యాలు రూపొందించుకోవడానికి మరో రెండేళ్ల కాలం పట్టింది. ఈ పరిస్థితిలో 1986 చివర ఆంధ్రప్రదేశ్ రాష్ట్రకమిటీలో సభ్యుల సంఖ్య తగ్గించి దాన్ని చిన్న కమిటీగా పునర్నిర్మాణం చేసి, కొంతమంది నాయకత్వాన్ని అక్కడి నుండి దండకారణ్యానికి కూడా పంపాలని ఏపిఎస్‌సి నిర్ణయం చేసింది. అందులో భాగంగా కామ్రేడ్ ప్రహ్లాద్ 'రాంజీ'గా దండకారణ్య ఉద్యమానికి ప్రత్యక్షంగా నాయకత్వం వహించటానికి వెళ్లాడు. అప్పటి వరకు ఏపి రాష్ట్రకమిటీ కార్యదర్శిగా, కార్యదర్శివర్గ సభ్యుడిగా దండకారణ్య ఉద్యమాన్ని గైడ్ చేయడంలో ముందుపీఠిన నిల్చిన ఆయన, ఇప్పుడు ప్రత్యక్షంగా అందులో భాగమయ్యాడు.

1987 ఫిబ్రవరిలో జరిగిన దండకారణ్య పార్టీ ప్రథమ మహాసభలో ఏర్పడిన ఫారెస్టు కమిటీ (ఎఫ్.సి.)లో సభ్యునిగా కామ్రేడ్ రాంజీ ఎన్నికైనాడు. ఆయన ఆంధ్రప్రదేశ్‌లో గడించిన అనుభవాన్ని దండకారణ్యంలో ప్రత్యక్షంగా అన్వయించి ఆ ఉద్యమాన్ని అభివృద్ధి చేయడంలో ముందుపీఠిన నిలిచాడు. ఆయన దండకారణ్యంలో గడ్చిరోలి ఉద్యమాభివృద్ధిపై ప్రత్యేకంగా కేంద్రీకరించాడు. ఉద్యమావసరాల కోసం కొద్దికాలం ఈస్ట్ డివిజన్‌కు కూడా వెళ్లాడు. ఆయన ఎఫ్.సి. సభ్యుడిగా 1987 నుండి 1993 వరకు ఉద్యమానికి నాయకత్వాన్ని అందించాడు. పార్టీ కేడర్ల, గెరిల్లా సైనికుల, కమాండర్ల, ప్రజల విశ్వాసాన్ని చూరగొన్నాడు. ఆ కాలంలో దండకారణ్య ఉద్యమం సంఘటితపడుతూ విస్తరించింది. ప్రజాపునాది పెరిగి వర్గపోరాటం తీవ్రతరమైంది. స్వీయాత్మక శక్తులు అభివృద్ధి చెందాయి. అవి శత్రువును ప్రతిఘటిస్తూనే గెరిల్లా యుద్ధాన్ని కొనసాగించడానికి కావలసిన రాజకీయ, సైనిక, నిర్మాణ సన్నాహాలు చేసుకున్నాయి. గెరిల్లా యుద్ధాన్ని ఆరంభించి పెంపొందించాయి. ఏడేండ్ల కాలంలో దండకారణ్య ఉద్యమంలో భాగస్వామిగా దానిని అభివృద్ధి చేయడంలో కామ్రేడ్ రాంజీ నిర్వహించిన పాత్ర ప్రముఖమైనది.

దండకారణ్యంలో ఆయన కొనసాగించిన గెరిల్లా సైనిక జీవితం ఆదర్శప్రాయమైనది. ఆయన ఒక గెరిల్లా యోధుడిగా, కమాండర్‌గా, పార్టీ నాయకుడిగా ఉద్యమాభివృద్ధి క్రమంలో విలువైన

పాత్ర పోషించాడు. పట్టణ ఆర్గనైజర్ల పద్ధతినీ, ప్రజాసంఘాల ఆర్గనైజర్ల పద్ధతినీ ప్రవేశపెట్టడం, విప్లవ మహిళా సంఘాల నిర్మాణం చేపట్టడం, వివిధ రంగాలలో మహిళలను ప్రోత్సహిస్తూ వారిని సాహసవంతమైన గెరిల్లా కమాండర్లుగా, సమర్థవంతమైన పార్టీ నాయకులుగా తీర్చిదిద్దడం, పితృస్వామ్య వ్యతిరేక పోరాటం నడపడం, పట్టణ-అడవి ఉద్యమ అనుసంధానం, గ్రెనేడ్లు-ఆయుధాల తయారీ మొదలైన వాటిలో ఆయన పాత్ర ముఖ్యమైనది. గెరిల్లా యుద్ధతంత్ర అభ్యాసంలో సైనిక శిక్షణా శిబిరాల ప్రాముఖ్యతను తొలి నుంచి గుర్తించిన సైనిక నిపుణుడాయన. 1981 నుంచి చివరి వరకూ ఆయన అనేక సైనిక శిక్షణా శిబిరాలలో విద్యార్థిగా, ఇన్‌స్ట్రక్టర్‌గా పాల్గొన్నాడు. 1987, 1989లలో పార్టీ నడిపిన సైనిక శిక్షణా శిబిరాలు గెరిల్లా యుద్ధతంత్ర వికాసంలో మైలురాళ్లుగా నిలిచిపోయాయి. ఈ శిబిరాలలో సాపేక్షికంగా మెరుగైన నూతన శిక్షణ లభించింది. ఆ క్యాంపులు గెరిల్లా సైనికులకు అవసరమైన సైనిక కళలను, టెక్నిక్కులను పరిచయం చేశాయి. కామ్రేడ్ రాంజీ ఆ శిక్షణా శిబిరాలలో విద్యార్థిగా పాల్గొని మార్క్స్‌మ్యాన్‌షిప్ పొందాడు. ఆయన గురిచూసి కాల్చడంలో మంచి నేర్పరి. ప్రజాయుద్ధ సైనికులకు ప్రాణం లాంటి క్రమశిక్షణను కచ్చితంగా పాటిస్తూ అందరూ పాటించేలా చేయటంలో ఆయన ఒక కమాండర్‌గా ఆదర్శంగా ఉండేవాడు. ఫారెస్టు కమిటీ రూపొందించిన స్టాండింగ్ ఆర్డర్స్ రూపకల్పనలో ఆయన ముఖ్యుడు. గెరిల్లా దళాలను ప్లాటూన్లుగా, కంపెనీలుగా సంఘటితపర్చడంలో, విస్తరింపజేయడంలో ఆయన ఎఫ్.సి.ఎం.గా, సి.సి.ఎం.గా చురుకైన పాత్రను పోషించాడు. పిఎల్‌జిఏ నిర్మాణంలో కూడా ఆయన పాత్ర కీలకమైనదే. వివిధ రకాల ఆయుధాలను ఉపయోగించడంలో ఆయన నేర్పరి. ఎంగెల్స్ రచించిన రైఫిల్ చరిత్ర నుంచి, షేర్ జంగ్ లాంటి వాళ్లు రాసిన సైనిక మాన్యువల్స్, తుపాకుల చరిత్ర వరకూ ఆయన అనేక మిలటరీ గ్రంథాలను మక్కువతో అధ్యయనం చేశాడు. శత్రువు అనేక సార్లు ఆయనను మట్టుబెట్టడానికి చేసిన దాడుల నుంచి ఆయన ప్రజల అండతో చాకచక్యంగా తప్పించుకోగలిగాడు.

## అంతర్గత పోరాటాల్లో పార్టీ పంథాను సమున్నతంగా నిలపడం

1985లో మునుపటి భాకపా (మా-లె) (పీపుల్స్‌వార్) ఆంధ్రప్రదేశ్ రాష్ట్రకమిటీలో ఆరు చెడులకు (కార్మికవర్గేతర ధోరణులు) వ్యతిరేకంగా రెక్టిఫికేషన్ క్యాంపెయిన్‌ను నడపాలని రాష్ట్రకమిటీ నిర్ణయించింది. దీని కొనసాగింపుగా 1985లో పీపుల్స్‌వార్ పార్టీలో మొదటి అంతర్గత పోరాటం జరిగింది. కేంద్రకమిటీలో సత్యమూర్తి, వీరాస్వామి తదితరులు పార్టీలో సంక్షోభ పరిస్థితిని సృష్టించారు. ఆ సమయంలో ఆంధ్రప్రదేశ్, దండకారణ్యాలలో పార్టీ కేడర్లను



పార్టీ పంథాపైన సమైక్యంగా, దృఢంగా నిలబెట్టడంలో ఏపిఎస్‌సి కార్యదర్శిగా, సభ్యుడుగా కామ్రేడ్ ప్రహ్లాద్ గొప్ప పాత్ర పోషించాడు. పార్టీ ప్లీనాలలో విచ్ఛిన్నకర అవకాశవాదులను ఒంటరి చేసి, వారి కుట్రల నుండి పార్టీని రక్షించుకొని పార్టీ సమైక్యతకు ఎంతగానో కృషి చేశాడు.

1991లో మునుపటి పీపుల్స్‌వార్ పార్టీలో రెండోసారి అంతర్గత పోరాటం తలెత్తింది. అప్పటి పార్టీ కార్యదర్శి కె.ఎస్.యే స్వయంగా ఆ సంక్షోభానికి కారకుడయ్యాడు. ఆ సందర్భంగా కె.ఎస్., బండయ్య, ప్రసాద్ తదితర అవకాశవాదుల, పదవీవ్యామోహపరుల విచ్ఛిన్నకర రాజకీయాల్ని కామ్రేడ్ రాంజీ చాలా సమర్థవంతంగా ఎదిరించాడు.

ఆ విధంగా పార్టీలో తలెత్తిన అవకాశవాద విచ్ఛిన్నకర ముఠాలకు వ్యతిరేకంగా కొనసాగిన అంతర్గత పోరాటాలలో నూతన నాయకత్వ టీంలో ఒకరిగా కామ్రేడ్ రాంజీ ప్రముఖ భూమిక నిర్వహించాడు.

## కేంద్రకమిటీ సభ్యుడిగా విశేష కృషి

కామ్రేడ్ రాంజీ 1993లో కేంద్ర ఆర్గనైజింగ్ కమిటీ (సిఓసి)లోకి కో-ఆప్ట్ అయ్యి, 1995 ఆల్ ఇండియా స్పెషల్ కాన్ఫరెన్స్‌లో కేంద్రకమిటీ సభ్యుడిగా ఎన్నికయ్యాడు. అప్పటి నుంచి బిమల్, కిషన్‌జీ పేర్లతో ఆయన మరింత ఉన్నతమైన బాధ్యతలు చేపట్టాడు. అవకాశవాదులను పార్టీ నుండి వేరుచేసి ఓడించిన పిదప, ముందుకు వచ్చిన నూతన నాయకత్వం దేశంలోని విప్లవోద్యమ విస్తరణకు ప్లాన్ రూపొందించుకొని చేసిన కృషిలో ఆ టీంలో ఒకరిగా ఆయన ప్రముఖ పాత్ర నిర్వహించాడు. అంతవరకు పీపుల్స్‌వార్ పార్టీ దక్షిణ భారతదేశానికే పరిమితమై ఉండేది. అలాగే నిజమైన విప్లవకారులతో ఐక్యత సాధించడం అనేది కూడా ఆనాడు ఒక ముఖ్యమైన తక్షణ కర్తవ్యంగా కేంద్రకమిటీ చేపట్టింది.

అలాంటి పరిస్థితులలో ఉద్యమ విస్తరణకు కామ్రేడ్ కోటేశ్వర్లు పశ్చిమ బెంగాల్‌కు వెళ్లాలని కేంద్రకమిటీ నిర్ణయించింది. ఆయన అప్పటి నుండి 18 సంవత్సరాల సుదీర్ఘకాలం బెంగాల్ విప్లవ ప్రజల-కామ్రేడ్స్ మధ్యనే ఉండి బెంగాలీ భాషను నేర్చుకొని, బెంగాల్ సామాజిక, ఆర్థిక, రాజకీయ పరిస్థితిని అవగాహన చేసుకొని ఉద్యమాన్ని నిర్మించి దానికి నాయకుడిగా పనిచేస్తూ అక్కడే తుదిశ్వాస వదిలాడు. బెంగాల్‌లో ప్రత్యేకంగా కేంద్రీకరించి పనిచేస్తూనే ఆయన ఉత్తర భారతదేశంలో వివిధ రాష్ట్రాలలో పార్టీ విస్తరణకు కృషి చేశాడు.